నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | జనవరి 29, 2024 | www.navatelangana.com

శివాలయానికి విరాళాలు అందజేత



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి గ్రామ దాతలు రూ. 74,624 విరాళంగా ఆదివారం అందించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్ రావు తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ... శివరామ క్షేత్రం ఆలయ పూర్తి నిర్మాణానికి 40 లక్షల రూపాయలు అవసరమ వుతుందని, విరాళాలు అందించే దాతలు ముందుకు రావాలని కోరారు. విరాళాలు అందించేవారు 9704619793లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోదాటి విద్యాసాగర్ రావు, ఎర్రబెల్లి వసంతారావు, బలుగూరి విజాకారావు, పోల్సాని సంపత్ రావు, కోదాటి వెంకటేశ్వరరావు, మాధవరావు, వెంకన్న, సంపత్ రావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో బీజేపీ విఫలం

నవతెలంగాణ-సంగెం

రైతాంగ,కార్మిక,కర్షక,ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అక్కినపల్లి యాదగిరి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల కన్వీనర్ దుపాకి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పెన్షన్ రూ.10000 చెల్లించాలని, హమాలీలను వెల్ఫేర్ బోర్డులో చేర్పించాలని అన్నారు. ఈ నెల 31న జరిగే బహిరంగ సభకు అన్ని రంగాల కార్మికులు హాజరు కావాలన్నారు. హమాలీలు యజమాన్యానికి జనవరి 29 నుండి సమ్మె నోటీసులు ఇవ్వాలన్నారు. ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 16 వరకు బైక్ ర్యాలీలు, నిరసనలు చేపట్టాలని అన్నారు. భవన నిర్మాణ కార్మిక మండల గౌరవ అధ్యక్షులు పొలబోయిన శ్రీనివాస్, కంది రవన్న, లోహిత గ్రామ అధ్యక్షులు దేవుల రాజు, హమాలి సంఘం అధ్యక్షులు గుండేటి స్వామి, ప్రవీణ్, భవన నిర్మాణ తీగరాజు పల్లి అధ్యక్షులు రమేష్, అనిల్ కుమార్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆనంద్

నవతెలంగాణ - పర్వతగిరి



క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మోసెస్ పాల్ ఆనంద్ అన్నారు. మండలం లోని జమాల్ పురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జున్ను కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో పాల్గొన్న ప్రతీ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జున్ను కనకయ్య మాట్లాడుతూ... ఆనంద్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ టీ షర్టులు అందించడంతో పాటు బోజన వసతి కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సరోజన, భోజ భాస్కర్, శ్రీనగర్ గ్రామ అధ్యక్షుడు రామారావు, అనంతారం గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవేందర్, గ్రామ సీనియర్ నాయకులు, జమాల్ పురం, సోమారం ప్రజలు పాల్గొన్నారు.

అరూరికే ఎంపీ టికెట్ ఇవ్వాలి

మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు దబ్బెట యాలాద్రి

నవతెలంగాణ - పర్వతగిరి

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ స్థానానికి బీఆర్ఎస్ నుండి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్‌కే ఎంపి టికెట్ కేటాయించాలని పర్వతగిరి ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు దబ్బెట యాలాద్రి బీఆర్ఎస్ అధిష్టానాన్ని కోరారు. మండలం లోని చింత నెక్కొండలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసిన యోధుడు రమేష్ మాత్రమే నని కొనియాడారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



సంస్కృతీ, కళలను పరిరక్షించాలి : సీపీఐ

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ సంస్కృతీ, కళలను పరిరక్షించాలని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సమన్యాయం, పర్యావరణ పరిరక్షణ, మూడవిశ్వాసాలను వ్యతిరేకిస్తూ ఇండియన్ పీపుల్ థియేటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన కళాజాత ఆదివారం కాశీబుగ్గకు చేరుకుంది. ఈసందర్భంగా మేకల రవి, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహలు కాశిబుగ్గలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ జయంతి సందర్భంగా గత ఏడాది సెప్టెంబర్ 28న రాజస్థాన్ రాష్ట్రంలో ప్రారంభమైన ఈ కళాజాత గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30న ఢిల్లీలో ముగుస్తుందన్నారు. కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. పోచమ్మ మైదాన్ లోని మినీ కల్చరల్ భవనం నిర్మించాలన్నారు. అనంతరం అప్పన్న కమలమ్మ లకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పలయ్య రవి లక్ష్మీనారాయణ దామెర కష్ణ రాంపల్లి నరేష్, గన్నారపు రమేష్, షేక్ బాష్మియా, పంజాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - మట్టెవాడ

శివనగర్‌లోని సీపీఐ ఆఫీస్‌లో ఏఐవైఎం నూతన సంవత్సర 2024 క్యాలెండర్‌ను రాష్ట్ర అధ్యక్షుడు, డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ యువజన, విద్యార్థి సమస్యల పరిష్కార అజెండానే తమ ప్రధాన కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాల భర్తీ జరపాలని, గత పాలకులతో విసుగుచెందిన యువత కాంగ్రెస్‌కు పట్టం కట్టారని, ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన నిలవాలని అన్నారు. వచ్చే నెల వరంగల్ లో 'వైస్ ఆఫ్ యంగ్ ఇండియా' పేరు మీద సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్క సుధీర్, ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తో పాటు జిల్లా నాయకులు సత్తుపల్లి భాస్కర్, మచ్చ రాము, మస్క సుమన్, అనిల్, మనోజ్ పాల్గొన్నారు.

తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ డైరీలు, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సంగెం

తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ వరంగల్ జిల్లా క్యాలెండర్ 2024ను ఆదివారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రామచంద్రం మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పరీక్షలు సమయంలో ఆందోళన గురి కాకుండా ఉండడానికి మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. కోవిడ్ టైంలో ఆన్లైన్ కౌన్సిలింగ్, ఆత్మహత్యల నివారణ కోసం సమస్యల పరిష్కార మార్గాలు, కౌన్సిలింగ్ సెంటర్స్, మెంటల్ హెల్త్ క్యాంపు ఏర్పాటుకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ప్రభుత్వ పాఠశాల లో ఒక సైకాలజిస్ట్ ఉండేటట్టు ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీధర్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మిథున్ గౌడ్, జిల్లా కార్యదర్శి బొజ్జ సురేశ్, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ శివుడు,కంచు అపర్ణ, కంచు ప్రభాకర్,దామోదర్, కళ్యాణి,పవిత్ర దేవి, సునీత, నాగలక్ష్మి, గోవర్ధన్, శ్రీనివాస్, కనుక చారి, డాక్టర్ ఎల్ శంకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు

జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ-మట్టెవాడ

బిజెపి ప్రభుత్వం ఈ పది సంవత్సరాల కాలంలో కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, దీనికి వ్యతిరేకంగా జనవరి 31 నుండి ఫిబ్రవరి 3 వరకు హనుమకొండలో సీఐటీయూ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ రైల్వేస్టేషన్‌లో సంబంధిత పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్‌వి రమ, కాసు మాధవితో కలిసి పాల్గొని గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజులు జరిగే సమావేశాల్లో భవిష్యత్ కర్తవ్యాలు నిర్ణయించబోతుందన్నారు. ప్రతి కార్మికునికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్లు, ఎంవీ యాక్ట్, విద్యుత్ సవరణ రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధి హామీని బలోపేతం చేయడం, ధరల నియంత్రణ తదితర అంశాలపై ఈ సమావేశాల్లో నిర్ణయం తీసుకోబోతుందన్నారు. ఉద్యోగ భద్రత, పని దినాలు, కనీస వేతనం ఇవ్వాలని రాబోయే రోజులలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీ పోస్టులను భర్తీ చేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. జనవరి 31న పబ్లిక్ గార్డెన్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు ముఖ్య వక్తలుగా ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి తపన్ సేన్, సీఐటీయూ రాష్ట్ర మాజీ కార్యదర్శి బీవి రాఘవులు, బహిరంగ సభలో పాలొంటారని అన్నారు. గున్నాల ప్రభాకర్, ఎం ఉపేందర్, మద్దూరి రవీందర్, యాకూబ్ పాషా, మహబూబ్, మల్లేశం, మురళి, రాజ్ కుమార్, మార్గం కిరణ్, విశ్వనాథ్, గోపాల్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ : రైతు సంఘం

నవతెలంగాణ - పర్వతగిరి



కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు. పర్వతగిరి మండల కేంద్రం లోని రైతు వేదిక లో ఆదివారం జరిగిన కార్మిక కర్షక మండల సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి విస్మరించిందన్నారు. ప్రజల సంపద అంబానీ, అధాని వంటి కార్పొరేట్ శక్తులకు అక్రమంగా అప్పనంగా కట్టబెట్టిందన్నారు. దేశానికి తిండి పెట్టే రైతాంగం పట్ల అనేక భారాలు మోపిందన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను బలవంతంగా భూముల నుండి వెళ్ళగొట్టే ప్రయత్నం చేసిందని, రైతాంగ ఉద్యమాలకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు పాల్పడుతూ కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందన్నారు. ఉపాధి కూలీల జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్వహించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసియాకుబ్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కన్వీనర్ రావుల రాజు, ఎండి రహిమాన్, తుంగ మహేష్ జంగా రమేష్ చిన్న చిన్న పెల్లి కుమార్, రైతు సంఘం మండల కన్వీనర్ జంగా మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



కిట్స్‌లో సాంకేతిక సెమినార్ విజయవంతం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కిట్స్ వరంగల్ క్యాంపస్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ల్యాబ్‌లో 'రైటింగ్ విన్నింగ్ ప్రపోజల్స్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-మెషిన్ లెర్నింగ్ రిలేటెడ్ ప్రాజెక్ట్స్ ఫర్ నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ ఫండింగ్ అపార్చునిటీస్' అనే అంశంపై సాంకేతిక సెమినార్ విజయ వంతంగా ముగిసిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక రెడ్డి ఆదివారం తెలిపారు. ముఖ్య అతిథిగా వక్త, హైదరాబాద్ ఫౌండర్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు, సీఈఓ కె శకుంతల పాల్గొని సెమినార్ ఇచ్చారని తెలిపారు. అలాగే హెడ్ ఐ స్క్వేర్ ఆర్ఈ, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లను కిట్స్ కళాశాల యాజమాన్యం, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె రాజా నరేందర్ రెడ్డి, వివిధ విభాగాల హెచ్ఓడిలు, డీన్‌లు, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ డి. ప్రభాకరా చారి, అధ్యాపక ఇన్‌ఛార్జ్‌లు ఇడిఎల్ కన్వీనర్, కె కిషోర్ కుమార్, ఐడియా ల్యాబ్ టెక్. కన్వీనర్, డాక్టర్ రాజు, కె. తేజ, పి దివ్యాంక్, ద్రుతి, డాక్టర్ బి జీవన్, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, శేషగిరి, శిరీష, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు ఘనంగా 'దర్గా' ఉర్సు ఉత్సవాలు

- పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని అన్నారం షరీఫ్ హజ్రత్ సయ్యద్ యాకూబ్ షా వలి దర్గాలో ఆదివారం రెండవ రోజు ఉర్సుఉత్సవాలు ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో దర్గా ముజావార్లు అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, మామునూర్ ఏసిపి సతీష్ బాబు, పర్వతగిరి సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పర్వతగిరి ఎస్సై వీరభద్ర రావు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో, వక్ఫ్ బోర్డ్ అసిస్టెంట్ సెక్రెటరీ ఫారూఖ్ వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ రియాజ్,ఎంపీపీ లునావత్ కమల పంతులు, మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు, పిఏసిఎస్ చైర్మన్ మనోజ్ కుమార్, సర్పంచ్ యశోదా, జెడ్పి కో ఆప్షన్ సర్వర్, మండల కో ఆప్షన్ షబ్బీర్, దర్గా సూపరింటెండెంట్ ముంతాజ్, ముజావార్లు గౌస్ పాషా, యాకూబ్ పాషా, షాబీర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



సమాజ హితం కోరుకునేదే కవిత్వం

ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసాచార్య

నవతెలంగాణ -నర్సంపేట

సమాజం హితం కోరుకునేదే కవిత్వం అని ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసార్య అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్‌లో కేతిరెడ్డి యాకూబ్ రెడ్డి రాసిన 'రెండు ప్రేమల వాన' పుస్తక సంపుటాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కవిత్వంలో మానవతావాదం, జీవన తాత్వికత మెండుగా ఉన్నాయన్నారు. కవి సంగమం వ్యవస్థాపకులు కవి యాకూబ్ మాట్లాడుతూ భావుకత, నిండు మానవ జీవిత సారం ఈ పుస్తకంలో ఉన్నాయన్నారు. సమాజ హితాన్ని కోరుకునేదే కవిత్వం, ఎక్కువ కాలం కొనసాగుతుందని మనుషుల్ని అర్థం చేసుకొని ముందుకు సాగించే కవిత్వం రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత కంది గోపాల్ రెడ్డి, ప్రముఖ వైద్యులు వీఎం. జేయుడు, బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ రెడ్డి, గీతాంజలి విద్యాసంస్థల అధినేత సుబ్బారావు, కవులు బండారి రాజ్ కుమార్, లీడ్ వ్యవస్థాపకులు కాసుల రవి కుమార్, వడ్లకొండ దయాకర్, పుచ్చ కుమార స్వామి, చిట్ల ప్రేమ్ కుమార్, శిల్పా జగదీష్, బిల్లా మహేందర్, కుంజ కళ్యాణి, చుక్కల సుదర్శన్, శ్రీలేఖ సాహితి టీ శ్రీరంగస్వామి, తండా హరీష్‌గౌడ్, తెలంగాణ సుప్రసిద్ధ కవులు, కళాకారులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్ల పంపిణీ ప్రారంభించాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ - నడికూడ



గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ ప్రారంభించి నగదు బదిలీ ద్వారా గొల్ల కురుమల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని జీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘంగా 2024 క్యాలెండర్‌ను నడికూడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం అప్పం తిరుపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో లింగయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల కుటుంబాలు 8109 సొసైటీలు 7 లక్షల31వేల 368 సభ్యులను లబ్ధిదారులను ఎంపిక చేసి 3,39,980మందికి పంపిణీ చేసి మిగతా వారికి పంపిణీ చేయలేదన్నారు. హనుమకొండ జిల్లాలో 179 సొసైటీలులో 21వేల236 లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందులో 14 వేల 874 మందికి పంపిణీ చేశారని మిగిలిన వారికి పంపిణీ చేయవలసి ఉందన్నారు. ఇందులో 1117 మంది అప్పులు తెచ్చి డీడీలు కట్టించుకుని రెండు సంవత్సరాలు దాటుతున్నా గొర్లు పంపిణీ జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గొర్ల పంపిణీ కోసం ప్రణాళిక రూపొందించి నగదు బాధితులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్ల కాపర్ లందరికీ పది లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, 50 సంవత్సరాల దాటిన ప్రతి వారికి రూ.5000 పెన్షన్ ఇవ్వాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, గొర్ల మేకల మీద కోసం కేటాయించిన జీవోలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ అప్పం చేరాలు, సర్పంచి ఉరా రవీందర్రావు మాట్లాడుతూ మండల కేంద్రంలో గొల్ల కురుమల కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు అప్పం తిరుపతి, భాష బోయిన ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు ముత్రి సారయ్య, ముత్రి సాంబయ్య, ఏ.చేరాలు, ఏం.చేరాలు, ఎం సందీప్, ఎం.శరత్, నాగరాజు, యం మహేందర్, ఎం శ్రీనివాస్, కే రమేష్, ఎం.రవి, ఎం రాకేష్, భాస్కర్, స్వామి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



'మట్టి- మట్టి' పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన ఆంధ్ర బ్యాంక్ రిటైర్డ్ జోనల్ మేనేజర్ శ్రీనివాసచారి రచించిన మట్టి- మట్టి పుస్తకాన్ని ఆదివారం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు చేతుల మీదగా ఆవిష్కరించారు. అనంతరం పుస్తక రచయిత మాట్లాడుతూ... నిరుపేద కుటుంబంలో జన్మించి, చిన్ననాటి నుండి రైతుల కష్టాన్ని చూశానని అన్నారు.ఎంతో కష్టపడి పని చేస్తే తప్ప రైతులకు పూట గడవని పరిస్థితి ఉంటుందని అన్నారు. 2007 నుండి మొదలుకొని 2023 వరకు మట్టి-మట్టి పుస్తకాన్ని రచించనాని పేర్కొన్నారు. రైతు గొప్పతనాన్ని, దీన పరిస్థితిని వివరిస్తూ స్వహస్తాలతో మట్టి పుస్తకాన్ని రచించి రైతులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. పుస్తక రచయిత చిన్ననాటి మిత్రుడని.. రైతుల కష్టాన్ని అర్థం చేసుకొని మట్టి- మట్టి పుస్తకాన్ని రచించడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య,స్థానిక సర్పంచ్ కాస ప్రవీణ్, షేక్ పాషా,అడ్వకేట్ రహిమోద్దీన్, స్థానికులు పాల్గొన్నారు.

పెసా కో-ఆర్డినేటర్స్, మొబిలైజర్లకు గౌరవవేతనం : మంత్రి సీతక్క



నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్రం 5వ షెడ్యూల్ ప్రాంతంలో పెసా చట్ట పరిధి ఏజన్సీ గ్రామాల అభివృద్ధికి పనిచేస్తున్న మొబి లైజర్లు 1278మంది,9 ఏజెన్సీ జిల్లాల పరిధి పెసా కో-ఆర్డి నేటర్లకు మంత్రి సీతక్క రూ.2,29,76,000 జంబో చెక్కు ను ఆదివారం పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ ఆధ్వ ర్యంలో అందజేశారు. భవిష్యత్తులో పెసా కమిటీల ఉద్యోగ భద్రత, చట్టం బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. గతంలో 2019 నుంచి 2023 మార్చి వరకు రావాల్సిన పెండింగ్ వేతనాలు ఇప్పించాలని కోరగా సంబంధిత కమి షనర్‌తో మాట్లాడి పెండింగ్ గౌరవ వేతనం ఇప్పిం చేందుకు కృషి చేస్తానని అన్నారు. ములుగు జిల్లా పెసా కో-ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, పెసా కమిటీ జిల్లా అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అగబోయిన రవి,మంగపేట మండల అధ్యక్షుడు కార్తిక్, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు ఇర్ప వెంకట్, తాడ్వాయి మండల అధ్యక్షుడు కొమురం చంద్రయ్య, వాజేడ్ మండల అధ్యక్షుడు ఇండ్ల సమ్మయ్య, ములుగు మండల అధ్యక్షుడు వజ్జ రాజు, ములుగు వెంకటాపూర్ మండల అధ్యక్షుడు కోట మల్లేష్, నూగూర్ వెంకటాపురం మండల అధ్యక్షుడు ఇర్ప రాజు పాల్గొన్నారు.

చేతన ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివి

చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృత్రిమ పాదాలకు కొలతల శిబిరాన్ని ఆదివారం ములుగు డీఆర్‌ఎల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. మంత్రి సీతక్క హాజరై మాట్లాడుతూ... నాలుగు సంవత్సరాలుగా చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమ నియోజకవర్గం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. కరోనా సమయంలో నిత్యావసర వస్తువులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సుమారు 15వేల నోటు పుస్తకాలు, గోదావరి నదికి వరదలు సమయంలో దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారని తెలిపారు. ఈ శిబిరంకు వరంగల్ మహబూబ్ నగర్, జగిత్యాల, కరీంనగర్, సిద్దిపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించిన వారు కృత్రిమ పాదాల కోసం వచ్చారని, మార్చి 17 తేదీన వాటిని పంపిణీ చేస్తామ న్నారు. అడిషనల్ కలెక్టర్ డాక్టర్. శ్రీజ, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రేమలత, చేతన ఫౌండేషన్ సభ్యులు దొడ్డా సీతారామయ్య, ముత్తినేని సురేష్, భూక్యా సత్తులాల్, చంద్రకాని నవీన్, షేక్.రషీద్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-ధర్మసాగర్



ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముదిరాజ్ కుటుంబానికి చేయూతనందించారు. మండలంలోని తాటికాయల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో పెసరు రాజయ్య మృతి చెందారు. ఈసందర్భంగా ఆదివారం మెపా బాధ్యులు బాధిత కుటుంబానికి నగదుతోపాటు, 50కేజీల బియ్యం, నెలకుసరిపడా నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి భార్య భాగ్యలక్ష్మి సహకారం అందించిన మెపా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర, హనుమకొండ జిల్లా, కాజీపేట్ మండలం బాద్యులు సింగారపు రామకృష్ణ, కనుకుంట్ల రవి, అంబటి కుమార్, అమ్మగారి శ్యాం సుందర్, సింగారపు మహేష్ కుమార్, సాధినేని సదా శ్రీను, దువ్వ దిలీప్, స్థానిక ముదిరాజ్ కులపెద్దలు పెసరు బొందయ్య, రాజు, మునిగాల బాలరాజు, పెసరు మోహన్, లింగం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని సన్మానించిన చర్చి సభ్యులు

నవతెలంగాణ-సుబేదారి



వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని జీడబ్ల్యూఎమ్‌సి 49వ డివిజన్ పివిసి చర్చ్ కమిటీ సభ్యులు సన్మానించారు. ఆదివారం హన్మకొండ 49వ డివిజన్‌లో ప్రకాష్ రెడ్డిపేటలోని పి.సి చర్చ్ కమిటీ వారు వరంగల్ పశ్చిమ శాసన సభ్యునిగా గెలిచి మొదటి సారిగా చర్చికి వచ్చిన సందర్భంగా చర్చి కమిటీ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు ఎమ్మెల్యేను సన్మానం చేశారు. అనంతరం వచ్చే సంవత్సరం చర్చ్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఉన్నందున చర్చి డెవలప్మెంట్ కొరకు నిధులు సమకూర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, ఫాదర్ మాత్యూస్, నాగపురి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణనపై ముఖ్యమంత్రి ప్రకటన హర్షణీయం

- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు

నవతెలంగాణ-హన్మకొండ



రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించటం పట్ల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు హర్షం ప్రకటించారు. కుల గణన చేపట్టి కులాల వారీగా లెక్కలు తీసి వారి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి వారి సంక్షేమానికి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని గత అనేక సంవత్సరాలుగా ఉద్యమాలు నడుస్తున్న గత ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వలన బీసీలు అట్టడుగు వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో అన్యాయానికి గురై తీవ్రంగానష్టపోయారన్నారు. ప్రధానమంత్రి బిసి అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడంలో పూర్తిగా విఫలమైనందున వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వాలు కులగణన చేపట్టాయన్నారు. మనపక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో కుల గణన ప్రక్రియ ప్రారంభమైందన్నారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో బీసీ కులగణనను చేపడతామని ఇచ్చిన హామీని అమలు పరిచేందుకు చర్యలు చేపట్టడం హర్షనీయమన్నారు. కుల గణన తర్వాతనే బీసీలకు 44 శాతం రిజర్వేషన్లను పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్నారు. రానున్న రాష్ట్ర బడ్జెట్లో బీసీల, కులవృత్తుల అభివృద్ధికి సంక్షేమానికి 25 వేల కోట్ల రూపాయలను కేటాయించాలన్నారు. చేనేత, గీత వృత్తులకు ఇస్తున్న విధంగా మిగతా చేతివృత్తుల వారందరికి కూడా 50 సంవత్సరాల వారికి పెన్షన్ ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.



ఆర్‌పీటీబీ రాష్ట్ర స్థాయి పునర్నిర్మాణ సమీక్ష సమావేశం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో 6000 కోట్ల రూపాయల విలువ ప్రభుత్వ భూములను కబ్జా చేసిందని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ తెలంగాణ బొజ్జ తారక పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య ఆరోపించారు. ఆదివారం హనుమకొండలోని ఆపార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పునర్నిర్మాణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సొంత ఇల్లు లేని పేద ప్రజలకు మూడు గుంటల భూమితో పాటు వ్యవసాయదారులకి రెండు ఎకరాల భూమిని పంపిణీ చేయాలని సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పని చేయాలని, కుల సంఘాల మాదిరిగా స్వార్థంతో పని చేయకుండా పార్టీ బలబైతానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళలకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. భూమి లేని ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలని, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బండి మొగిలి, సీనియర్ అడ్వకేట్ న్యాయం అది మహిదం జయపాల్, రెడ్డి మల్ల శ్రీనివాస్, జిల్లా మహిళా నాయకురాలు పార్వతి, ఖమ్మం జిల్లా పార్టీ సీనియర్ నాయకులు రామారావు, రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ తెలంగాణ బొజ్జతారకంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ - గెజిటెడ్ అసోసియేషన్ సంఘం ఎన్నిక

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్-గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ)సంఘం ఎన్నిక జరిగింది. ఆదివారం వివిధ జిల్లాల నుండి తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్-గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) సంఘం సభ్యులు హాజరై, వ్యవస్థాపక అధ్యక్షులు కొండమల్ల రవి అధ్యక్షతన ఇందిరా పార్క్ హైదరాబాద్ నందు సమావేశమై రాష్ట్ర సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొండమల్ల రవి, గౌరవ ధ్యక్షులుగా శేఖర్, ఉపాధ్యక్షులుగా కాసార్ల శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శిగా పట్టాల విజయ్ బాబు, కోశాధికారిగా మహ్మద్ షఫీ, ప్రచార కార్యదర్శిగా మహ్మద్ గౌస్, సంయుక్త కార్యదర్శులు మరుపట్ల మల్లయ్య, మార్తా కృష్ణ స్వామి, కార్యవర్గ సభ్యులుఎద్దు రామకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో గల రెవెన్యూ నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు ఏ ఆపద వచ్చినా వారికి న్యాయం చేయడం జరుగుతుందన్నారు.

లక్ష్మీగణపతి టైర్స్, ఫోమ్ కార్ వాష్ షాప్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ కాకతీయ యూనివర్సిటీ రోడ్డులోని 100 ఫీట్ రోడ్, తులసి బార్ వద్ద నూతనంగా ఏర్పాటు లక్ష్మీగణపతి టైర్స్, ఫోమ్ కార్ వాష్ షాప్ ప్రొప్రైటర్ ఈశ్వర్ నాయక్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో షాప్ ఏర్పాటు చేసుకొని తమ కాళ్లపై తాము నిలబడటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్,రమేష్ నాయక్, పరమేష్ నాయక్, పాల్గొన్నారు.



ఫిబ్రవరి 16 దేశవ్యాప్త వ్యాపార సంస్థల బంద్‌ను

జయప్రదం చేయండి

- జిల్లా రైతు సంఘ నాయకులు ఈసంపల్లి బాబు

నవతెలంగాణ-నల్లబెల్లి



దేశవ్యాప్తంగా కార్మికుల హక్కులను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు చట్టాలను తక్షణమే నిలిపివేయాలని దేశంలోని అన్ని కార్మిక సంఘాలు ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా వ్యాపార సంస్థల బందును జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు ఈసంపల్లి బాబు, సీపీఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్ అన్నారు. మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా రైతు సంఘం నాయకులు ఈసంపల్లి బాబు పాల్గొని మాట్లాడారు. దేశంలో అభివృద్ధికి మూలం కార్మికులు వారి హక్కులను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం చట్టాలను తీసుకొచ్చి ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. రానున్న రోజుల్లో కార్మికులతో కలిసి పోరాటాలు చేసి కార్మిక హక్కులను సాధించుకుంటామన్నారు. దేశంలో కార్మికుల పొట్టను కొట్టే హక్కులను తీసుకురావద్దని ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా బందును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొడిగె సమ్మయ్య, కడియాల మనోహర్, పల్లె రవి, ఇస్లావత్ నెహ్రూ, నరేష్, ఈర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను చైతన్య పరచడంలో కళాకారులు ముందుండాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణ శంకర్
- హనుమకొండలో ప్రజానాట్యమండలి జాతా ముగింపు

నవతెలంగాణ-హనుమకొండ



ప్రజలను చైతన్య పరచడంలో కళాకారులు ముందుండాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణ శంకర్ అన్నారు. తెలంగాణ ప్రజానాట్యమండలి రెండు రోజుల జాతా హైదరాబాద్‌లో ప్రారంభం కాగా ఆదివారం హనుమకొండలో ముగిసింది. తొలుత కాళోజీ విగ్రహానికి సీపీఐ, ప్రజానాట్యమండలి నాయకులు, కళాకారులు పూలమాలలు వేసి కాళోజీ కళాక్షేత్రం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ కళాక్షేత్రం వద్ద జరిగిన సభలో కలవేణ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వేచ్ఛ, సమానత్వం, సమాజ మార్పు కోసం ప్రజానాట్యమండలి జాతా చేపట్టడం జరిగిందని, తెలంగాణలో కవుల, కళాకారుల ప్రాముఖ్యతను, నిజాం వ్యతిరేక సాయుధ పోరాటంలో సుద్దాల హన్మంతు లాంటి కవుల ప్రాధాన్యతను చాటి చెప్పడమే జాతా లక్ష్యమన్నారు. కాళోజీ నారాయణరావు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను, రాజ్య హింసకు పాల్పడితే ప్రశ్నించే తత్వాన్ని నేర్పారని, కాళోజీ ఆశయాలను కళాకారులు భుజాలపై వేసుకుని ముందుకు సాగాలన్నారు. సుద్దాల హన్మంతు, కాళోజీ లాంటి మహనీయుల బాటలో సాగుతూ ప్రజలను చైతన్యం చేసే మార్పులో కళాకారులు భాగస్వామ్యం కావాలన్నారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వం కాళోజీ కళా క్షేత్రాన్ని పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం దానిని వెంటనే పూర్తి చేసి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చి కవులు, కళాకారులకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కె.శ్రీనివాస్, పల్లె నర్సింహ, జాతా దళ సభ్యులు లక్ష్మినారాయణ, కే.ఉప్పలయ్య, గన్నారపు రమేష్, ఆరెల్లి రవి, దామెర క్రిష్ణ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఎస్ కే. బాష్ మియా, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, సాంబయ్య కవిత, ప్రమీల, స్వప్న, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

కులగణనను స్వాగతిస్తున్నాం

- మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్

నవతెలంగాణ-మట్టెవాడ



రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కులగణన చేపట్టన్నట్లు ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్లు ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60లక్షల మంది ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారని, వారందరికీ విద్యా, ఉపాధి, ఉద్యోగాల్లో రిజర్వేషన్లలో సరైన వాటా లభించడం లేదని వాపోయారు. ఎప్పుడో స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన బీసీ లెక్కింపునే ప్రాతినిధ్యంగా ఇప్పటికీ లెక్కలు చెబుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కులగణనకు కార్యాచరణ సిద్ధం చేస్తుండటం పట్ల ముదిరాజ్ వర్గాల్లో భవిష్యత్తుపై ఆశలు రేకెత్తుతున్నాయని పేర్కొన్నారు. ముత్తరాజ, ముదిరాజ్, మున్నురాజు, నెత్రాజు, లింబాలక, బంట్లు, తెనుగోళ్ళు, కభార్గల్, కోలి, కొర్వి, పాలెగల్లు, పొనుగాళ్ళు, ముత్తరాయల్, ముత్తరాచ, ముత్తరాశి తదితర పేర్లతో పిలువబడుతున్న వారందరినీ ముదిరాజ్ సామాజిక వర్గంగా ఒకే కాలంలో లెక్కించాలని ప్రభుత్వానికి సూచించారు. ముదిరాజ్‌ల జనాభాను పక్కాగా లెక్కించి తమను బీసీ-ఏలో చేర్చాలని కోరారు. కులగణనతో సుప్రింకోర్టు ఉత్తర్వులు కూడా అమలు చేసినట్లవుతుందని, వెంటనే కార్యాచరణ ప్రారంభించి ముదిరాజ్ జనాభా లెక్క తేల్చి, మేమెంతో మాకంత రిజర్వేషన్ వాటా ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నీరటి రాజు ముదిరాజ్, బోనాల రమేష్ ముదిరాజ్,సింగారపు రామకృష్ణ ముదిరాజ్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్, కాజీపేట్ మండలం అధ్యక్షులు కనుకుంట్ల రవి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నూనె శివ కుమార్, దువ్వ దిలీప్, అంబటి కుమార్, సింగారాపు మహేష్, ఏంబాడీ మధు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎండు గంజాయి పట్టివేత

- రైళ్లలో విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-మట్టెవాడ



గంజాయి నిర్మూలనలో భాగంగా కిలో వరంగల్ ఎక్సైజ్ అధికారులు వరంగల్ రైల్వేస్టేషన్‌కు వచ్చే రైళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 10 కిలోల ఎండు గంజాయి రవాణా చేస్తున్న ఒరిసా రాష్ట్రానికి చెందిన సంజయ్ నాయక్‌ని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ అరెస్టుకు సంబంధించిన సంబంధించిన వివరాలను ఖిలా వరంగల్ ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపారు. జిల్లా ఎక్సైజ్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గంజాయి నిర్మూలనలో భాగంగా ఆదివారం ముంబై నుండి భువనేశ్వర్ వెళ్లే కోణార్క్ ఎక్స్‌ప్రెస్, సింగరేణి ప్యాసింజర్, లోకమాన్య తిలక్ నుండి విశాఖపట్నం వెళ్లే ఎల్టిటి ఎక్స్‌ప్రెస్‌లను తనిఖీ చేయగా నిందితుడు నాయక్ రెండు గంజాయి తరలిస్తూ పట్టుబడినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో డిజే సిఐ నీరజా, ఎక్సైజ్‌స్టేషన్ ఎస్‌ఐలు సరిత, రేష్మ సుల్తానా, కిష్టయ్య పాల్గొన్నారు.

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

- ఏసీపీ కిషోర్ కుమార్

నవతెలంగాణ-దామెర

పరకాల ఏసీపీ కార్యాలయంలో దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఏసీపీ కిషోర్ కుమార్ కౌన్సిలింగ్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిషోర్ కుమార్ మాట్లాడుతూ నేర ప్రవృత్తిని విడిచిపెట్టి సామాన్య పౌరులుగా జీవించాలని అన్నారు. నేరాలు ఆ సాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో పరకాల రూరల్ సీఐమల్లేష్, ఎస్సై అశోక్ పాల్గొన్నారు.





బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని మాదారం కాలానికి చెందిన బోట్ల శ్రీలేఖ ఇటీవల మృతి చెందగా ఆదివారం మాదారం అభివద్ధి కమిటీ చైర్మన్ పసుల నాగరాజు ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ సహాయం అందే విధంగా చొరవచూపుతామన్నారు. అదే కాలానికి చెందిన సీపీఐ నాయకులు దుప్పటి సాంబయ్య అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారిని కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని త్వరగా ఆరోగ్యం కుదుటపడాలని ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో మాదారం అభివృద్ధి కమిటీ సభ్యులు, గౌరవ సలహాదారులు,కమిటీ నాయకులు సంతోష్, సదయ్య, సంపత్, రవి, సదన్ కుమార్, రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పరకాల

గొర్ల, మేకల పెంపకం దారుల సంఘం సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక అమరధామంలో గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోర్ల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ ముద్రించిన కొత్త సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం శుభసూచకమన్నారు. గత ప్రభుత్వ హయాంలో గొర్ల, మేకల పెంపకం దారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి డీడీలు కట్టి గోర్లు, మేకలు ఇస్తారనుకుంటే సంవత్సరాలు గడిచిన ఇవ్వకపోవడం చాలా దారుణం అన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా సబ్సిడీ ద్వారా అందించేలా ప్రత్యేక చొరవ చూపాలని, అదేవిధంగా బ్యాంకుల ద్వారా 70 శాతం సబ్సిడీ రుణాలను సైతం అందించాలన్నారు. గొర్లు, మేకలు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తే గొల్ల, కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోర్లు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా డైరెక్టర్ బండారి నారాయణ, నాయకులు పవన్ కుమార్, రాజు, శ్రీకాంత్, రాజ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలి

- కాజీపేట ట్రాఫిక్ సీఐ కే.సుజాత

నవతెలంగాణ-కాజీపేట

విద్యార్థులు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి క్రీడలలో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కాజీపేట ట్రాఫిక్ సిఐ కే.సుజాత అన్నారు. హనుమకొండ డిస్ట్రిక్ అండ్ ప్రైవేట్ స్కూల్స్ హాడుప్స ఆధ్వర్యంలో తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో రెండు రోజుల పాటు విద్యార్థులకు క్రీడలు నిర్వహించగా ఆదివారం రెండో రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాజీపేట ట్రాఫిక్ సిఐ సుజాత హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని పెంపొందించడానికి హాడుప్స క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతీ విద్యార్థి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి విద్యార్థి దశనుండే లక్ష్యాలను సాధించడానికి ముందుకెళ్లాలన్నారు. జాతీయ స్థాయిలో క్రీడలలో గుర్తింపు సాధించి దేశానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో హాడుప్స అధ్యక్షులు వర్ధమాన్ జనార్ధన్, చీఫ్ అడ్వైజర్ షణ్ముఖ చారి, తాళ్ల పద్మావతి కళాశాలల చైర్మన్ తాళ్ల మల్లేశం, బన్సల్ క్లాసెస్ చైర్మన్ రమణారెడ్డి, అడ్వైజర్స్ బుచ్చిబాబు, వేణు మాధవరావు, కోశాధికారి శంకర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ రెడ్డి, స్పోర్ట్స్ కన్వీనర్ వెంకట్ రెడ్డి, సతీష్, నితిన్, అమరేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ట్రక్కులకు రేడియం స్టిక్కర్లు అంటించిన ట్రాఫిక్ పోలీసులు

నవతెలంగాణ-మట్టెవాడ

రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసిపి యం.భోజరాజు, సూచనల మేరకు వరంగల్ ఆవరణలో ఆదివారం వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాక్టర్లు, చిన్న టిప్పర్లు ట్రక్కుల వెనుక బాగాన రేడియం స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సిఐ పి.వెంకన్న మాట్లాడుతూ ట్రాక్టర్లు, చిన్న టిప్పర్లు, ట్రక్కుల యజమానులు వెనుక నుండి వచ్చే వాహనదారులకు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడిపి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్లా పోలీసుల తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్‌ఐలు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

టీజీ గురుకుల సెట్ విద్యార్థులకు ఉచిత కోచింగ్

నవతెలంగాణ-సంగెం

మండల కేంద్రంలో మార్గం స్వచ్ఛంద సేవా సొసైటీ వరంగల్ (రిజిస్ట్రేషన్ 2540/2003) ఆధ్వర్యంలో అన్ని గురుకుల విద్యాసంస్థల్లో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ అందిస్తున్నామని సంస్థ అధ్యక్షుడు బొజ్జ సురేశ్, కార్యదర్శి సింగారపు బాబు ఒక ప్రకటనలో తెలిపారు. పేద బాలురు, బాలికలు గురువుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంనకు ఐదవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో అకాడమిక్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ (టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్), తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ (టిటిడబ్ల్యూఆర్‌ఐఎస్), తెలంగాణ మైనార్టీ గురుకులాల విద్యాసంస్థల సొసైటీ(టీఎంఆర్‌ఈఐఎస్), మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ (ఎంజెపిటిబిడబ్ల్యూఆర్‌ఈఐఎస్), టీజీ గురుకుల సెట్ 2024 ఉమ్మడి ప్రవేశ పరీక్షల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఉచిత కోచింగ్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం 7801078784 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

12వ వార్డు యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మాజీ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక 12 వ వార్డు యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నుకున్నారు. వార్డు ఇంచార్జ్ శ్రీరామ్ శ్రీనివాస్, కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వంగ యుగేందర్, కార్యదర్శి బొంత పల్లి వెంకటేష్, కోశాధికారి కాముని సమ్మయ్యల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బత్తిని వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా బిట్ల నాగేంద్రబాబు, కోశాధికారిగా పాసికంటి వెంకటేషులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా జక్కుల అనిత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఆదివారం ఉత్తర్వులను జారీ చేశారు. నియామక పత్రాన్ని డిసిసి కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అనితకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా అధ్యక్షురాలుగా తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటారని చెప్పారు. తను నియామకానికి సహకరించిన డిసిసి అధ్యక్షులు ప్రతప్ రెడ్డి, మహిళా రాష్ట్ర జిల్లా అధ్యక్షులు సునీతా రావు, బడికే ఇందిరలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు మన వంతు కృషి చేస్తానని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసి, సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానన్నారు.



రోడ్డు త్రవ్వి తీసిన బీటీయే రోడ్డుకు సైడ్ బర్మ్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి చేపట్టిన అభివృద్ధి పనులు కొన్ని నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. పాలకుర్తి నుండి మొండ్రాయి వరకు 20 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి సుమారు సంవత్సర కాలం అవుతుంది. ఇంతవరకు రోడ్డు వైపులా వేయవలసిన సైడ్ బర్మ్ పనులు పూర్తికాలేదు. రోడ్డు రీ కంట్రక్షన్ బీటీ ఫార్మేషన్ సందర్భంగా గతంలో ఉన్న బీటీ రోడ్డును తవ్వి రోడ్డుకి ఇరువైపులా పోశారు. రోడ్డు పూర్తి అయిన వెంటనే ఇరువైపులా సైడ్ బర్మ్ వేయవలసిన కాంట్రాక్టర్ మర్చిపోయారని జనం వాపోతున్నారు. అదేవిధంగా రోడ్డు మధ్యన డివైడర్ పెయింట్ వేయాల్సినది కూడా వేయకుండా విడిచిపెట్టారు. రోడ్డుపై డివైడర్ మార్కింగ్ లేకపోవడంతో రాత్రిపూట ప్రమాదాలు తరుచూ జరుగుతున్న సంఘటనలు నెలకొంటున్నాయని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా అధికారులు వెంటనే మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేయాలని వాహనదారులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మిగిలిన పనులు త్వరలో పూర్తి చేస్తాం : ఆర్ అండ్ బి డీఈ వి.జీవన్ కుమార్

బీటీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ రోడ్డుకు ఇరువైపులా సైడ్ బర్మ్ , రోడ్డుపై ప్రమాద హెచ్చరికల బోర్డులు, అదేవిధంగా రోడ్డుపై డివైడర్ కలర్ మార్కింగ్ కూడా సదర్ బిటి నిర్మాణం చేసిన కాంట్రాక్టర్‌కే బాధ్యత ఉంటుంది. ఇటీవల శాసనసభ సాధారణ ఎన్నికలు, ఇతరత్రా అనివార్య కారణాల వల్ల పనులు పూర్తి చేయలేకపోయాము. త్వరలోనే మిగిలిపోయిన పనులన్నీ వెంటనే పూర్తి చేస్తామని డీఈ జీవన్ కుమార్ తెలిపారు.

30న జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపికలు

నవతెలంగాణ-జనగామ

ఈ నెల 30న జిల్లా కేంద్రంలోని ప్రెసిడెంట్ గ్రౌండ్‌లో జనగామ జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ బాల బాలికల జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.భగత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు గ్రౌండ్లో హాజరు కావాలన్నారు. జనవరి 1, 2006 తరువాత జన్మించిన వారు అర్హులని తెలిపారు.ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఆధార్ కార్డుతో హాజరు కావాలన్నారు. వివరాలకు భగత్ 6303717467, 9848910545, కే.రవి 9849683470 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.



వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, ఎస్సై మహేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో ద్రావిడ్ హోం హాస్పటల్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల కోసం ఆరోగ్యం పట్ల వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. అనంతరం మహిళలకు ఉచితంగా వివిధ రకాల పరీక్షలు నిర్వహించి 150 మంది మహిళలకు మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు నూకల ఐలయ్య కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనిల్ కుమార్, ఆస్పటల్ వైద్యులు డాక్టర్ దీప, డాక్టర్ రమ్య, డాక్టర్ భార్గవి, డాక్టర్ హిమబిందు, జఫర్గడ్ డాక్టర్ సోమనారాయణ తదితరులు పాల్గొన్నారు.



చెట్టుపై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు వంగ ఎల్లయ్య రోజువారీ వృత్తిలో భాగంగా ఆదివారం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కాలు జారీ కింద పడగా నడుము, కాలుకు గాయాలయ్యాయి. తోటి కల్లుగీత కార్మికులు కుటుంబ సభ్యులు జనగామ జిల్లా శ్రీకృష్ణ హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య ఆసుపత్రిలో ఆరోగ్య పరిస్థితిని డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. నడుము వెన్నుపూస విరిగిందని కాలుకు గాయాల య్యాయని, హైదరాబాద్‌కు తీసుకువెళ్లాలని డాక్టర్లు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వంగ ఎల్లయ్యకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రభుత్వం ప్రమాదాల నివారణకు సేఫ్టీ మోకులు అందించి గీతా కార్మికుల ప్రాణాలను కాపాడాలని కోరారు. వారి కుటుంబానికి ప్రభుత్వం 5 ల క్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో కేజీకేఎస్ జిల్లా కమిటీ సభ్యులు బసవగాని మహేందర్, వడ్లకొండ వెంకటేష్, మండలాధ్యక్షులు బైరు కుమారస్వామి, టిసిఎస్ అధ్యక్షులు కొయ్యడ రమ లింగం, గుర్రం బాలరాజు, కొయ్యడ చంద్రయ్య, బాబ్బూరు లక్ష్మీనారాయణ, మాచర్ల మహేందర్, కుర్రెముల సోమయ్య, వంగ శ్రీనివాస్, కుర్రముల పరమేష్, రాంబాబు, చింతల మల్లారెడ్డి, వంగ అంజమ్మ, మెరుగు ఉమా, వంగ ఉమా తదితరులు ఉన్నారు.

గ్రూపులే బీఆర్ఎస్ ఓటమికి కారణం

- కష్టపడిన కార్యకర్తలను గుర్తించలేదు
- మోసగాళ్ళనే నమ్మారు
- బయటపడిన కార్యకర్తల మనోగతం
- తప్పులను సరిదిద్దుకొని ముందుకు సాగుదాం
- వరంగల్ పార్లమెంట్, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి, స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-పాలకుర్తి





గ్రామ స్థాయిలో గ్రూపులను ఏర్పాటుచేసి, ప్రోత్సహించడం వల్లనే పాలకుర్తిలో ఓటమిపాలయ్యామని బీఆర్ఎస్ కార్యకర్తలు తమ మనసులో మాటను బయటపెట్టారు. ఆదివారం మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన జరిగిన పాలకుర్తి పాలకుర్తి నియోజకవర్గం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి స్టేషన్‌ఘన్పూర్, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు, మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్‌లు హాజరయ్యారు. సమీక్ష సమావేశంలో కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రూపులను నివారించకుండా ప్రోత్సహించడం వల్లనే ప్రజలు మండల స్థాయి నాయకులపై తిరుగుబాటు చేశారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, మోసం చేసే వారికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం కార్యకర్తల్లో అసంతృప్తి నెలకొందని అభిప్రాయపడ్డారు. ఓటమిపాలైనప్పటికీ పాత విధానాన్నే అవలంభిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనాదరణ లేని కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే మిగతా కార్యకర్తల్లో తిరుగుబాటు మొదలైందని వివరించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను మార్చాల్సిన అవసరం ఉందని, జిల్లా కమిటీని ఏర్పాటు చేసి అధ్యక్షున్ని మాత్రమే ప్రకటించారని జిల్లా కమిటీలో మండలాల వారిగా ప్రాతినిధ్యం లేకపోవడంతో కార్యకర్తల్లో నిరాశ నిస్పృహలు నెలకొన్నాయని తెలిపారు. కమిటీలన్నింటిపై ప్రక్షాళన నిర్వహించి చర్యలు చేపట్టాలని సూచించారు. పాలకుర్తిలో ఓటమికి గ్రూపులే ప్రధాన కారణమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమల సుధాకర్ రావు కుండబద్దలు చేశారు. గ్రూపులను ప్రోత్సహించడం ఇప్పటికైనా విడనాడాలని హితబోధ చేశారు. అనంతరం స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తప్పులను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వంలో అధిక నిధులను తీసుకువచ్చి పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత ఎర్రబెల్లి దయాకర్ రావుకు దక్కిందని, పాలకుర్తిలో విజయం సాధిస్తామని ధీమా ఉన్నప్పటికీ ప్రజల తీర్పును గౌరవించి శిరసా వహించాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పులను సరిదిద్దుకొని పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించేందుకు పాలకుర్తి నియోజకవర్గంలో అధిక మెజారిటీ సాధించాలని, గ్రూపులను విడనాడి కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమిపాలైనప్పటికీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడరాదని అందరం కలిసికట్టుగా అండగా ఉంటామని, కార్యకర్తలకు వెన్నంటి ఉండేందుకు వారానికి ఒకసారి పాలకుర్తికి వస్తుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండలాల కార్యదర్శులు, గ్రామస్థాయి అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సేవలు మరువలేనివి

- రిటైర్డ్ ఐఏఎస్ అరవింద్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ మాజీ ఎమ్మెల్యే రోండ్ల లక్ష్మారెడ్డి సేవలు ఎనలేనివని మర్చిపోలేనివని మాజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఐఏఎస్ బద్దం అరవింద్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల ఏర్పాటులో భాగంగా మండల ప్రజలు లింగాలగణపురం గ్రామాన్ని మండల కేంద్రం చేయడానికి ఎంతో కృషి చేశారని ఆయన సేవలకు గుర్తుగా మండల కేంద్రంలో విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. జనగామ ప్రాంతంలో ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎరాపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, సర్పంచ్ విజయ మనోహర్, మాజీ సర్పంచ్ లింగారెడ్డి రెడ్డి, సంఘం నాయకులు ఆగారెడ్డి, రుకోధర్ రెడ్డి, పోరెడ్డి మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు ఎదునూరి వీరయ్య, నీలం స్వామి, లింగాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





సర్పంచుల కాలం 6 నెలలు పొడగించాలి

- అభివృద్ధికి ఆటంకం కలిగించొద్దు
- స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కాంగ్రెస్ పార్టీ వచ్చింది.. ప్రజాస్వామ్యం వచ్చింది... స్వాతంత్ర్యం వచ్చింది ... స్వేచ్ఛావాయువులతో.. రాష్ట్ర ప్రజలు బ్రతకున్నారని కాకుండా.. స్థానిక ఎన్నికలకు ప్రత్యేక అధికారులను నియమించకుండ, గ్రామ స్థాయి సర్పంచులకు 6 నెలల పదవీ కాలం పొడిగించాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తూన్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు. ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ కేంద్రానికి రూ. 272 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరైనప్పటికీ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పనులు జరగడం లేదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కానీ, ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి, పబ్బంగడిపే విధంగా ప్రయత్నిస్తుందన్నారు. హామీలు ఇచ్చిన కొత్త పాలకులు నూతన పనులు మంజూరైన కూడా అవి జరిగే పనుల్లో నమ్మకం లేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పనులు చేయొద్దని, కొత్త పనులు ఇవ్వకపోయినా గత ప్రభుత్వ మంజూరు చేసిన పనులను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రజలు తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి అధికారులోకొచ్చిన కాంగ్రెస్‌ని నమ్మే పరిస్థితిలో ఈప్రజలు లేరన్నారు. ఇప్పటికైనా గత ప్రభుత్వాలు ఇచ్చిన అభివృద్ధి పనుల పట్ల స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 31న సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి అవుతున్న తరుణంలో మరో ఆరు నెలలు పొడిగించాలన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బెల్దే వెంకన్న, రాపోలు మధు సూదన్‌రెడ్డి, బూర్ల శంకర్, ఎంపిటిసిలు నర్సింహులు, రజాక్, వెంకటస్వామి, నీల గట్టయ్య, ఐలోని సుధాకర్, సుధాకర్ బాబు, తోట సత్యం, గుర్రం ఫాతి కుమార్, జీడి ప్రసాద్ పాల్గొన్నారు.



అట్టహాసంగా ఏకశిలా జూనియర్ కళాశాలల స్పార్క్లింగ్ సెలబ్రేషన్స్

- మన ఆలోచనలు ఆకాశమే హద్దుగా ఉండాలి
- జీవన్ లాల్ లావుడియా, ఐఆర్ఎస్

నవతెలంగాణ-హన్మకొండ



మన ఆలోచనలు ఆకాశమే హద్దుగా ఉండాలని ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ లావుడియా అన్నారు. ఆదివారం ఏకశిలా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన స్పార్క్లింగ్ సెలబ్రేషన్స్ అంగరంగ వైభవంగా, విజయవంతంగా ఏకశిలా టెక్నోస్కూల్ పెంబర్తి హసన్‌పర్తిలో జరిగాయి.ఈ కార్యక్రమానికి ఏకశిలా విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ విద్యాధర సుబుద్ధి, కమిషనర్-ఇన్కమ్ టాక్స్ ఏపి, టిఎస్ జీవన్‌లాల్ లావుడియా హాజరైనారు. ఈ సందర్భంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసెర్ విద్యాధర సుబుద్ధి మాట్లాడుతూ కాలం విలువ గుర్తించిన వారే విజయ సోపానాలు పొందుతారని, ఎవరి సమయం వారికి మంచి మంచి అవకాశాలు ఇస్తుందని దానిని సద్వినియోగం చేసుకున్న వారే విజేతలుగా నిలుస్తారన్నారు. మనం చేసే కృషిని బట్టే ఫలితాలు ఉంటాయని, కాలంతో యుద్ధం కష్టంతో సావాసం చేస్తేనే విజయం నీవశమవుతుందని తెలిపారు. జీవన్‌లాల్ లావుడియా మాట్లాడుతూ ఈ రోజు మన జీవితం ఎక్కడ మొదలైంది అనేది ముఖ్యం కాదని, మన జీవితం ఎంత ఉన్నత స్థాయిలో నిలిచింది అనేది ముఖ్యమని, అందరి జీవితాలు ఒకేలా మొదలైతాయని కానీ ఎవరైతే కృషి, పట్టుదలతో ముందుకు వెళ్తారో వారే విజేతలు అవుతారని తెలిపారు. సోమరిగా బతకడం సులభమే కానీ, ఏ రోజైతే తనకు తాను మారుతానని నిర్ణయం తీసుకున్న సమయం కష్టంగానే ఉండవచ్చు కానీ అది మిమ్మల్ని ఉన్నత స్థితిలో ఉంచుతుందని తెలిపారు. ఏదైతే పని సులభంగా ఉంటుందో ఆ పనిని ఆపేసి ఏదైతే పని కష్టంగా ఉంటుందో, ఏ పనిలో అయితే పోటీదారులు ఎక్కువగా ఉంటారో ఆ పనిని మొదలుపెట్టిన రోజే మన విజయానికి బాటలు పడతాయని తెలిపారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని, ఉపాధ్యాయుల సమిష్టి కృషిని, యాజమాన్య ఆశయాలను దృష్టిలో ఉంచుకొని మనసు నియంత్రతో కష్టపడి కాక ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు నిర్వహించడమే మాకు ఇచ్చే గొప్ప గురుదక్షిణ అన్నారు. అదేవిధంగా ఏకశిలా విద్యార్థులు అనేక పోటీ పరీక్షల్లో సాధించిన విజయాలు ఏకశిలా కీర్తి ప్రతిష్టలను జాతీయస్థాయిలో విజయ డంకా మోగించాయనిడంలో అతిశయోక్తి లేదని తెలిపారు. అంతేకాక ఐఐటి, నీట్ పోటి పరిక్షలలో ఎంపికైన ఏకశిలా విద్యార్థులకు రూపాయల 10వేల నగదు పారితోషికం ప్రకటించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో టాపర్స్‌కి రెండో సంవత్సరంలో ఫీజు రాయితీ, రెండో సంవత్సరంలో టాపర్స్‌కి నగదు పారితోషికాలు ప్రకటించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు గౌరు రాజి రెడ్డి, బేతి కొండల్ రెడ్డి, గౌరు సువిజ తిరుపతి రెడ్డి, ముచ్చ జితేందర్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపల్స్ ఇ.తిరుపతి రెడ్డి, జి.సుధాకర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

- ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణనారాయణ ఆకాంక్షించారు. కాకతీయ యూనివర్సిటీ దూర విద్యా కేంద్రంలోని సెమినార్ హాల్లో ఆదివారం జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ విభాగ అధిపతి, రాష్ట్ర పూలే ఆశయ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మాణం దశ-దిశ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ఎఫ్టూ ప్రొఫెసర్ రాజారాం, కె.యు ప్రొఫెసర్ తాడూరి శాస్త్రి హాజరయ్యారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన పాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ ప్రగతి భవన్‌ను మహాత్మ జ్యోతిరావు పూలే భవన్‌గా నామకరణం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంను పూర్తి స్థాయిలో పునర్జీవనం చేయాలన్నారు. యూనివర్సిటీలో ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, విద్యారంగానికి 6.5 నుంచి 15 శాతం బడ్జెట్ కేటాయించాలని కోరారు. 317,142 జీవోలు పునఃపరిశీలన చేయాలని సదస్సు తీర్మానం చేసింది. అనంతరం ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రిపేర్ చేయవలసింది పోయి కూల్చివేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పునర్నిర్మాణం చేయాలన్నారు. గతంలో మంత్రి మండలి భజన మండలిగా మారిపోయిందని విమర్శించారు. కేసీఆర్‌ను ఇలవేల్పుగా, కెసిఆర్ కుటుంబానికి దాసోహం అయ్యారన్నారు. పదవి విరమణ పొందిన వారి కులాల్లో ఉన్నవారికి పోస్టింగ్ ఇచ్చారన్నారు. డబ్బులు తీసుకువచ్చిన వారికి సచివాలయంలో అవకాశం కల్పించారు కానీ సమస్యలతో వచ్చిన వారికి సచివాలయం లోపలికి వెళ్లే వీలు కల్పించలేదన్నారు. వచ్చిన మార్పులకు అనుగుణంగా విద్యవస్థలో చాలా మార్పులు తీసుక రావాలన్నారు. గత ప్రభుత్వంలో కౌలు రైతులకు గుర్తింపు లభించలేదన్నారు. లోకసభ ఎన్నికల్లో గెలిపించి ప్రభుత్వాన్ని కాపాడవలసిన అవసరం ప్రతి ఒక్కరికి ఉండాలని పిలుపునిచ్చారు. 30 వేల పాఠశాలలో 6000 పాఠశాలలు గత ప్రభుత్వంలో మూసివేసారన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం చాలా వెనుకబడిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని అనేక రంగాలకు విస్తరింప చేయాలన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే 50,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అనంతరం ఇఫ్టూ ప్రొఫెసర్ కే.రాజారాం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసినందుకే ఇప్పుడు తెలంగాణ పునర్నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కంపెనీలకు భూములు ఇస్తున్న వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పించడం లేదన్నారు. రేవంత్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌లో జరిగిన అభివృద్ధి వరంగల్‌లో ఎందుకు జరగలేదని విమర్శించారు. మొదట టీఎస్పీఎస్సీలో ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. టాంక్ బండ్ మీద గద్దర్, కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని జర్నలిజం ఫ్యాకల్టీ కంజర్ల నరసింహ రాములు, శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ సుధాకర్, వెంకటేశ్వర్లు, పద్మ, మోటే చిరంజీవి, ఈర్ల సురేందర్, డాక్టర్ జీ.శంకర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మహబూబాబాద్
సోమవారం | జనవరి 29, 2024 | www.navatelangana.com

రెడ్యాల ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామ ప్రజల సురక్షితమైన తాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్పంచ్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వాటర్ ప్లాంట్‌ను ఎన్నారై వెన్నం శ్రీకాంత్ రెడ్డి సోదరులు వెన్నం విజయ్‌కాంత్‌రెడ్డి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి రెడ్యాల ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తన తల్లి వెన్నం సరోజ దేవి జ్ఞాపకార్థం ద్వితీయ వర్ధంతి సందర్భంగా రెడ్యాల ప్రజలకు వాటర్ ప్లాంట్ నిర్మించి ఇచ్చినట్లు తెలిపారు. వాటర్ ప్లాంట్ స్థలం, షెడ్డు పది లక్షల రూపాయలతో వాటర్ ప్లాంట్ యంత్రాలను సమకూర్చినట్లు తెలిపారు.

జాతీయ ఎడ్యుకేషన్ అవార్డుకు వల్లి నాయక్ ఎంపిక



నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ అధ్యాపకులు బి.వల్లినాయక్ జాతీయ ఎడ్యుకేషన్ 2024 సంవత్సరం అవార్డుకు ఎంపికైనట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యారంగంలో సామాజిక సేవా చేసిన వారికి ఫ్లగ్ ఇన్ పిఆర్ సంస్థ ప్రతీ ఏటా ప్రకటించే ఈ అవార్డును వల్లి నాయక్‌కు మార్చి 31న ఢిల్లీలో ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.వల్లినాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే పోటీ పరీక్షల నోటిఫికేషన్‌లకు అనుగుణంగా ప్రణాళిక ప్రకారం ప్రిపేర్ అయి ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో తగిన సలహాలు, సూచనలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళా సాధికారికతతోనే సమాజాభివృద్ధి అని జిల్లా కాంగ్రెస్ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. ఆదివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వాసుపత్రిలో చిన్నారులకు కొత్త దుస్తులు, గర్భిణి మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ గత రెండు రెండున్నర దశాబ్దాలుగా ప్రజా జీవితంలో ఉన్నామన్నారు. నాజన్మదినం సందర్భంగా నిరుపేద మహిళలకు, ఆర్థికంగా తోడ్పాటు అందించేందుకు తమ వంతు భాధ్యతగా కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించమన్నారు. ఎంబ్రాయిడరీ,జూట్ బ్యాగుల శిక్షణ కూడా ఉంటుందన్నారు. ఎవరి మీదా ఆధారపడకుండా మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలని పిలుపునిచ్చారు. జీవితంలో ఎవరు ఏ పని చేసినా అది ఇతరులకు ఉపయోగ పడేలా ఉండాలని సూచించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి సివిల్ సర్జన్ మలోత్ రవీందర్ మాట్లాడుతూ మేనకాశంతన్ రామరాజు దంపతులు చేస్తున్న సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గొర్రె చిట్టిబాబు, గుండెల రాజు, యువ నాయకులు నారాయణ్ సింగ్, సిరిపురం వీరన్న, పింద్రాల రాందాసు, సాగర్ రామరాజు, చిట్టిమల్ల శ్రీమన్, బండి శ్రీహరి, కోలా సత్యం, అలువాల లాలయ్య, కరాటే ఖాజా, నోముల తిరుపతి రెడ్డి, జానీ, రాము తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేర్పుల వెంకన్న



నవతెలంగాణ-మహబూబాబాద్

మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజాకళాకారులు ఉద్యమించాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేర్పుల వెంకన్న కళాకారులకు పిలుపు నిచ్చారు. ఆదివారం పెరుమళ్ళ జగన్నాథంభవన్‌లో ప్రజానాట్య మండలి మహబూబాబాద్ జిల్లా నాలుగవ మహాసభలు కొమ్ము శ్రీనివాస్, హరిత, బోరస్వామి, అలువాల రామకృష్ణ అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన వెంకన్న మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి హిందువుల మధ్య క్రిస్టియన్ల, మైనార్టీల మధ్య చిచ్చు పెడుతూ ప్రజలను విడదీస్తున్నారన్నారు. బలహీన వర్గాలపై దాడులకు పూనుకొని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా కళాకారులు ప్రజల కష్టాలను కన్నీళ్లను కళారూపంలో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని గుర్తు చేశారు. కళాకారులకు 50 సంవత్సరాలు నిండిన కళాకారులకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కళాకారులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో జిల్లా నిర్మాణ బాధ్యులు సూర్నపు సోమయ్య, జిల్లా కన్వీనర్ నక్క సైదులు, జంగం ఉప్పలయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, నక్క ఉప్పలయ్య కడారి విజయ, జ్యోతి, కొయ్యేటి రామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కడియం సత్యం, మమ్మద్ యాకుబ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లు చేసిన సేవలు అభినందనీయం



నవతెలంగాణ-గార్ల

గత ఐదేళ్లుగా సర్పంచులు పంచాయతీల అభివృద్ధికి చేసిన సేవలు, ప్రజలకు అందించిన సహకారం అభినందనీయం అని జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, ఎస్సై జీనత్ కుమార్, ఎంపీడీవో రవీందర్‌లు అన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ఈ నెల 31తో ముగుస్తుండటంతో గార్ల సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, కొత్త పోచారం సర్పంచ్ భూక్య మోతీలాల్‌లకు అయా పంచాయతీ కార్యాలయాలలో ఆదివారం ఆత్మీయ వీడ్కోలు సభలను నిర్వహించి శాలువలతో ఘనంగా సత్కరించారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా సర్పంచ్‌లు పాలకవర్గం అన్ని రంగాలలో శక్తి మేర అభివృద్ధి చేశారని గత అయిదేళ్ళ కాలంలో వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అయా సర్పంచ్ లు అజ్మీర బన్సీలాల్, భూక్య మోతీలాల్‌లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియాకు, పాలక వర్గ సభ్యులకు, వివిధ రాజకీయ పార్టీలకు, ప్రభుత్వ అధికారులకు, అభివృద్ధికి అండగా నిలిచిన గ్రామ పంచాయతీ ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సర్పంచ్‌లతో సహ పాలకవర్గ సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కట్టె బోయిన శ్రీనివాస్, ఎంపిటీసిలు శీలం శెట్టి రమేష్, మన్నె పల్లి సుగుణాదేవి, ఉప సర్పంచ్‌లు కె.మహేశ్వర రావు, ఎల్.భాస్కర్ రావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, ధనియాకుల రామారావు, జి.సక్రు, టి.కృష్ణ, వార్డు సభ్యులు టి.శ్రీనివాస్, అనిల్, కళ్యాణి, సుమలత, పంచాయతీ కార్యదర్శులు కుమార్ స్వామి, రమేష్, ప్రముఖులు జితేందర్ అగ్ర వాల్, కమాల్ అగ్ర వాల్, యం.సైదయ్య పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం లైన్స్ క్లబ్ మహా అన్నదానం




నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 28వరోజు ఆదివారం లయన్ దాసరి స్రవంతి అశోక్ కుమార్ సొంత గ్రామం కోరుకొండపల్లిలో కామ్రేడ్ ధర్మన్న కూడలిలో పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 28 రోజులు నిర్విరామంగా కొనసాగడానికి సహకరిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్, ట్రెజరర్ సమకూర నరసయ్య, వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కటకం చంద్రశేఖర్, ఫాస్ట్ జెడ్‌సి ఎర్నం శ్రీరాములు, పాస్ట్ సెక్రెటరీ మారం సమ్మిరెడ్డి ,ట్రెజరర్ చింత కరుణాకర్, కొడకండ్ల ప్రభాకర్, మడిపెద్ద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఇనుగుర్తి

వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం తామందరూ చదువుకున్న పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కన్న సాంబయ్య, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, భిక్షపతి, రామకృష్ణ, చింతామణి, పిఈటి శ్రీనివాస్, డ్రాయింగ్ నారాయణ, చారి, మంగతాయారులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్, బొమ్మెర బాలకృష్ణ, కొయ్యండి శ్రీధర్, సుంకర శివ, ఇనుగుర్తి మధు, బొడ్లాడ సురేష్, పింగిలి సురేష్, సత్తూరి అశోక్, మట్టపల్లి అశోక్, వల్లపు కళింగరాజు, గాడుదుల లింగన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో... బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

- టీఎస్ యూటీఎఫ్ టిడబ్ల్యూ గురుకులం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.సురేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్

ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలలో పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలని టిఎస్ యూటీఎఫ్ టిడబ్ల్యూ గురుకులం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.సురేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత బాలికల పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ టిడబ్ల్యూ గురుకులం రాష్ట్ర అధ్యక్షులు టిటిడబ్ల్యుఆర్ఈఐఎస్ గురుకులం విభాగం జయశంకర్ భూపాలపల్లి డివిజన్ కమిటీ సమావేశం రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ గురుకులంలో గత ఆరు సంవత్సరాలుగా బదిలీలు, ప్రమోషన్స్ నిర్వహించడంలే

దని, పారిటీ స్కేల్స్‌ను హైకోర్టు సూచనల ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి మాట్లాడుతూ సెలవు దినాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు వీక్లీ ఆఫ్ ఇవ్వాలని, ప్రత్యేక వార్డెన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి టీఎస్ మల్లారెడ్డి మహబూబాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంజీవ, శ్రీనివాస్, అలాగే మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, రాజశేఖర్, జయశంకర్ భూపాలపల్లి రీజియన్ బాధ్యులు హట్కర్ బాలాజీ, శ్యామల, భూపాలపల్లి రీజియన్లో వివిధ గురుకుల నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా టీఎస్ మల్లారెడ్డి టీటీడబ్ల్యుఆర్ఈఐఎస్ ఉమ్మడి జయశంకర్ భూపాలపల్లి రీజియన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గురుకుల విభాగం ఉమ్మడి జయశంకర్ భూపాలపల్లి రీజియన్ కమిటీ ప్రెసిడెంట్ వి.తిరుపతి, జనరల్ సెక్రెటరీ ఈ.సురేష్, ట్రెజరర్ జి.సుమిత్ర, వైస్ ప్రెసిడెంట్ డి.బలరాం, ఎం.రమారాణి, కే.రాకేష్, సెక్రెటరీస్ పి.కృష్ణ, బీ.శైలజ, బి.రమ, బి.సుజాత, ఏ.మహేశ్వరి, బి.సునీత, రాజబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మోనో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి

- సీపీఎం మండల కార్యదర్శి దుండి వీరన్న



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన మోనో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని సీపీఎం మరిపెడ మండల కార్యదర్శి దుండి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఆ చెట్ల ద్వారా మానవ ప్రాణవానికి ప్రమాదం ఉందని సామాజికమధ్యమాలలో ప్రచారం జరుగుతున్న అధికారులు తమకేమీ పట్టనట్లుగా ఉన్నారన్నారు. ఆ చెట్లల్లో పూత ద్వారా ఎక్కువ శ్వాస కోశ, గుండె జబ్బు, ఉబ్బసం ఉన్నవారికి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో సుప్రీంకోర్టే వాటిని నివారించాలని ప్రత్యేక ప్రకటన చేసినప్పటికీ ఆ చెట్లను పెంచుతూ లక్షల రూపాయలను వృథా చేస్తు ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఆ చెట్లను తొలగించి వాటికి చెట్లకు బదులు ప్రత్యామ్నాయంగా పూల చెట్లను ఏర్పాటు చేయాలని కోరారు.



మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రామన్నగూడెం గ్రామంలో మృతి చెందిన వీరాపురం యాకయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రామన్నగూడెం గ్రామ ఉపసర్పంచ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి ఎంతో బాధాకరమన్నారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రతీ ఒక్కరు అండగా ఉండాలని కోరారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల మురళి, సుంకరి శ్రీనివాస్, బాబురావు, రాగయ్య, చీకటి జగదీష్ గౌడ్ పాల్గొన్నారు.



అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని చిన్న నాగారం గ్రామానికి చెందిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సర్పంచ్ గాయపు జైపాల్ రెడ్డి అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో ఆలయ శాశ్వత పూజారిగా బైరు యాదగిరి కుటుంబం, గౌరవ అధ్యక్షులుగా సర్పంచ్ జయపాల్ రెడ్డి, కమిటీ చైర్మన్‌గా గండు రమేష్, కార్యదర్శి చెడుపాక వెంకన్న, కోశాధికారి నాయన మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా వివిధ కులాలకు చెందిన వారిని ఎన్నుకోవడం జరిగింది. బత్తిని యాదగిరి, బైరు పటేల్ రవి గౌడ్, దాసరి రాజయ్య, వైదుగుల కుమార్ రెడ్డి, ఉడుత కొమురుమల్లు, గుండ్ల సుధాకర్, ముత్యాల సంపత్, పోలోజు ఈశ్వర చారి, నిడిగంటి చంద్రమౌళి, భూక్య బాలాజీ, మిత్తింటి బాలక్రిష్ణ, వరి పల్లి ఉప్పలయ్య, మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసుకుంటూ గ్రామంలో తదితర దైవ కార్యములు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్, బైరు భద్రయ్య, మద్దెల సుధాకర్, బొమ్మెర సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఎం నేత తాళ్లూరి నరసయ్య 10వ వర్ధంతి



నవతెలంగాణ-గార్ల

నేడు మండల పరిధిలోని బుద్ధారం చౌరస్తాలో సీపీఎం సీనియర్ నాయకులు తాళ్లూరి నరసింహారావు (నర్సయ్య) పదవ వర్ధంతి కార్యక్రమాన్ని ఉదయం 8 గంటలకు నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని వర్ధంతి సభకు సీపీఎం మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, అనుబంధ సంఘాల జిల్లా, మండల నాయకులు, సాను భూతి పరులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

విశ్వహిందూ పరిషత్ కేసముద్రం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక సీతారామ మందిరంలో రామజన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో జనవరి 22 అయోధ్య రామోత్సవ కార్యక్రమాల నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా విశ్వహిందూ పరిషత్ మానుకోట జిల్లా ప్రధానకార్యదర్శి కృష్ణమోహన్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మానుకోట జిల్లా కార్యవాహ పింగళి శ్రీనివాస్ పాల్గొన్నారు. కేసముద్రం మండల విశ్వహిందూ పరిషత్ మండల కమిటిని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బాణాల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా తాడూరి ఉమేశ్, కోశాధికారిగా అల్లం నిరంజన్ వీరితో పాటు సహాయకార్యదర్శి శ్రీరామ్ సంతోష్, బానోత్ మోహన్, ముక్క సందీప్, గూగులోతు వీరన్న, బాల్ మోహన్, గాదె శ్రీనివాస్, దొమ్మటి దేవేందర్, కొనకటి మహేందర్, పరకాల కుమార్, మహేశ్వరం వేణుమాధవ్, కోయగురి జనార్దన్ రెడ్డి, హరిదాస్ వేణు, గూగుల్ రాము, అంబాల భాస్కర్‌లను ఎన్నుకున్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం కావాలి : కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు అంజయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

రాబోయే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు విద్యావంతులు, మేధావులు, యువత సిద్ధం కావాలని కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం మహబూబాబాద్‌లో జూనియర్ కళాశాల మైదానంలో మిత్ర వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అర్బన్ పార్టీ అధ్యక్షులు ఘనపురం అంజయ్య ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మహబూబాబాద్ పట్టణంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లు నమోదు చేసుకోవాలని, ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిత్ర వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంధసిరి ఉప్ప లయ్య, హరికృష్ణ రెడ్డి, కటిక శ్రీనివాస్, సంక బద్రి నారాయణ, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కే.పద్మాకర్ రెడ్డి, ఎన్.ప్రభాకర్ రెడ్డి, వాసుదేవ్, జలంధర్, చీకటి చంద్రయ్య, మురళీధర్, స్వామి, ఆరెళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి : కవిత

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో పెట్టిన అన్ని రకాల ఆర్థిక బిల్లులను వెంటనే చెల్లించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం నెలల తరబడి నిలిపివేసిన బిల్లులను చెల్లిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. మరణించిన, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల ఆర్థిక చెల్లింపులు నెలలు, సంవత్సరాలు తరబడి పెండింగులో ఉంచడం దారుణమన్నారు. మెడికల్ బిల్లులు కూడా చెల్లించక పోవడంవల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో మాదిరిగా మూడు రోజుల్లో బిల్లులు చెల్లించే విధానం అమలు చేయాలని కోరారు. అర్ధాంతరంగా వాయిదా వేసిన టీచర్ల పదోన్నతులు, బదిలీలను వేసవి సెలవుల్లో పూర్తిచేయాలని, జి.ఓ.317 వల్ల స్థానికత కోల్పోయిన వారందరికీ న్యాయం చేయాలని, మేనిఫెస్టోలో పెట్టిన అన్ని విద్యారంగ హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య, బొల్లం శ్రీనివాస్, బలాస్టి రమేష్, సైదుల్ పాషా, జిల్లా కార్యదర్శులు సోమ విష్ణువర్ధన్, మల్లెల సాంబయ్య చీకటి ఉపేందర్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ, వీఓఏ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకేపీ, విఓఏ ఉద్యోగుల సంఘం నూతన జిల్లా కమిటీని 25 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా కుంట ఉపేందర్, అధ్యక్షులుగా నీలం కృష్ణవేణి, ఉపాధ్యక్షులుగా కందుల శోభారాణి, గుగులోత్ హన్మంతు, శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా చింతా మౌనిక, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా వెలిశాల సుధాకర్, సహాయ కార్యదర్శులుగా చిల్ల నిరంజన్, బోళ్ళ ఉమారాణి కోశాధికారిగా ఆకుల వసంత ఎన్నికయ్యారు. సమావేశాల్లో సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కందునూరి శ్రీనివాస్, గుగులోత్ ఝాన్సీ, యూనియన్ నాయకులు లలిత, కుమారి, రమ, మంజుల, ఇందిరా, శ్రీలత, శ్రీనివాస్, వినోధ, అనిత, అంగన్వాడీ యూనియన్ నాయకులు స్నేహబిందు, సరోజ, తిరుపతమ్మ, సలీమా పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల

కార్మిక హక్కుల చట్టాలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేసి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తెలంగాణ బిల్డింగ్ ఆదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం సుతారి మేస్త్రిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల మాయమాటలతో నమ్మి మోసపోయిన భవన నిర్మాణ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వమైన వారి సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను తక్షణమే విడుదల చేయాలని, వారికి మండల కేంద్రంలో అన్ని వసూలతో కూడిన సుతారి కూలీ అడ్డాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేస్త్రిలు మౌలానా, జడ శ్రీను, వీరయ్య లాలు, సత్యం, లల్లు, రవీందర్, వెంకన్న, సుతారి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాల రమేష్



నవతెలంగాణ-మరిపెడ

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కందాల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం 2024 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలతో దేశానికి ప్రమాదం పొంచిఉందని, ఆ చట్టాల వల్ల సామాన్య రైతులు నష్టపోయి కార్పొరేట్ సంస్థలైన పెట్టుబడిదారులకు ఉపయోగపడుతుందని వాపోయారు. ఆ చట్టాల సవరణ పేరుతో అనేక చట్టాలను మార్పులు తీసుకొచ్చి కార్మిక హక్కులను కోల్పోయే విధంగా కేంద్ర ప్రభుత్వం కోరుకుంటుదన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు రద్దు కోసం మరోసారి ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ జిల్లా నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు ఎస్కే ఇమామ్ సాబ్, వడ్లకొండ ఉప్పలయ్య, రైతు సంఘం నాయకులు భయ్యా సురేష్, వీర వీరన్న, యామని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ సీఐ కిరణ్ బదిలీ



నవతెలంగాణ-మహాదేవపూర్

సుదీర్ఘకాలం మహాదేవపూర్ సీఐగా పనిచేసిన టి కిరణ్ ఆదివారం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఖమ్మం జిల్లా సత్తుపల్లికి బదిలీపై వెళ్లారు. ఈ సదర్భంగా సీఐ కిరణ్ మాట్లాడుతూ సుమారు మూడు సంవ్సరాల పాటు సమర్ధవతంగా విధులు నిర్వర్తించానని, ఈ ప్రాంతం తనకు అన్ని రకాల స్మృతులను, అనుబంధాన్ని అందించిందని అన్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన మహాదేవ్ పూర్ సర్కిల్ పరిధి ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, రెవెన్యూ, ఇరిగేషన్, మెడికల్,హెల్త్, ఎండోమెంట్ (కాళేశ్వర దేవస్థాన అధికారులు, పురోహితులు) సరస్వతి బ్యారేజీ, లక్ష్మి బ్యారేజి, లక్ష్మి పంప్‌హౌస్ ఇరిగేషన్ అధికారులకు, సిబ్బందికి అన్ని ప్రభుత్వ ప్రభుత్వేతర శాఖల అధికారులకు, సిబ్బందికి, తన పర్యవేక్షణలో మహాదేవపూర్ సర్కిల్‌లో పనిచేసిన ఎస్సై, ఏఎస్ఐ, సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

మేడారానికి పోటెత్తిన జనం.. భారీగా ట్రాఫిక్ జామ్

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం జాతరకు ఇంకా సుమారు 24 రోజుల సమ యం ఉంది. అయినా నెల రోజుల ముందు నుండే ముం దస్తుగానే సందర్శకుల తాకిడి పెరిగింది. ఆదివారం సం దర్శకుల రద్దీతో మేడారంలో పండుగ వాతావరణం కనిపించింది. ఆదివారం కావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నుంచి సుమారు లక్షకు పైగా ప్రజలు తరలిరావడంతో మేడారం కిక్కిరిసింది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి వనదేవతల గద్దెల వద్ద నిలు వెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. సందర్శకుల రద్దీ పెరగడంతో అధికారులు సమ్మక్క ప్రధాన ద్వారం మూసివేసి క్యూలైన్ల ద్వారా గద్దెల వద్దకు పంపించారు. ఈఓ రాజేంద్రం పర్యవేక్షించారు. జంప న్నవాగు నుంచి మొదలు.. నార్లాపూర్, చింతల్, వెంగ్లా పూర్ వరకు సుమారు పది కిలోమీటర్లు, మేడారం ఆర్టీసీ బస్టాండ్ నుంచి



తాడ్వాయికి వచ్చే దారిలో ఐదు కిలోమీటర్ల మేర అడవిలో చెట్ల కింద సందర్శకులు వంటావార్పు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు.

కాగా పస్రా నుంచి మేడారానికి, కాటారం మీదుగా కాల్వపల్లి నుంచి మేడారానికి ప్రైవేటు వాహనాల్లో సందర్శకుల వాహనాల తాకిడి పెరగింది. దీంతో నార్లాపూర్ నుంచి జంపన్నవాగు వరకు, జంపన్నవాగు నుంచి మేడారం నీడ చెట్ల వరకు వాహనాలతో ట్రాఫిక్ జామ్ అయింది. తాడ్వాయి నుండి మేడారానికి గుడ్డేలుగుల బండ







నుండి సుమారు 6 కిలోమీటర్ల వరకు భారీగా వాహనాలు ట్రాఫిక్ సమస్య తలెత్తింది. జంపన్నవాగు, మేడారం, చిలకలగుట్టు, రెడ్డిగూడెం, ఆర్టీసీ బస్టాండ్ నుంచి తాడ్వాయి ఆరు ఏడు కిలోమీటర్ల వరకు వాహనాలు రోడ్ల వెంట బారులు దీరాయి. సందర్శకులు రెండు గంటల పాటు ఇబ్బందులు పడ్డారు. పోలీసులు ట్రాఫిక్ సమస్య పరిష్కరించి వాహనాలను దారి మళ్లిం చి సమస్యను పరిష్కరించారు.



గీతా కార్మికుడికి గాయాలు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రానికి చెందిన కొండపాక చంద్రమౌళి గీతా కార్మికుడు తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలయ్యాడు. శనివారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో కాలు విరిగింది. కుటుంబ సభ్యులు ఆయనను ములుగు సామాజిక ఆస్పత్రికి తరలించారు. చంద్రమౌళి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు మార్క కొమురయ్య, జిల్లా నాయకులు మోటాపోతుల చందర్ గౌడ్, కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్, మాజీ అధ్యక్షులు మార్కా కుమార్ గౌడ్, ఆరెల్లి శంకర్ గౌడ్ కోరారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-మహాదేవపూర్



చిట్యాల మండలం నైన్ పాక గ్రామానికి చెందిన మాచర్ల తిరుపతి గౌడ్ 10 రోజుల క్రితం వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కిందపడి నడుము పక్కటెముకలు విరిగి కాళ్ల చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆదివారం వారి ఇంటికి వెళ్లి గీతా కార్మికుడిని పరామర్శించి రూ.2000 ఆర్థిక సాయం చేసి చేయూ తనిచ్చారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబారాతి పోషన్న జాయింట్ సెక్రెటరీ కొత్తపెల్లి రాజు, యూత్ ఇన్‌చార్జ్ చింతకింది రాజు, వర్షిత్ తదిఇ తర సభ్యులు పాల్గొన్నారు.

జీపీ పాలకవర్గం 'ఆత్మీయ వీడ్కోలు'

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. ఉపసర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్ పంచాయతీ కార్యదర్శి విజేందర్‌తో కలసి దేవేందర్ గౌడ్ పాల్గొని మాట్లా డారు. ఈనెల 31తో ఐదేండ్లు పూర్తి అవుతుందన్నారు. పాలకవర్గం తమకు అనేక విధాలు సహకారాలు అందించిందని కృతజ్ఞతలు తెలిపారు. ఘనపురం గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యాంటీ రేబిస్ టీకాలు వినియోగించుకోవాలి

మండల పశు వైద్యాధికారి డాక్టర్ తిరుపతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జంతువులకు ఉచితంగా అందించే యాంటీ రేబిస్ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ తిరుపతి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జంతు సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 30న భూపాలపల్లి మండలంలోని జంగేడు పశువైద్యశాల లో పెంపుడు (కుక్కలు) జంతువులకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు ఇస్తున్నట్టు తెలిపారు. పెంపుడు జంతువుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పూర్వ విద్యార్థుల అ'పూర్వ' సమ్మేళనం

నవతెలంగాణ-గోవిందరావుపేట

1984-85, 1985-86 ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆదివారం జరిగింది. సుమారు 35 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుంటూ కళాశాల అనుభవాలను నెమరు వేసుకున్నారు. అప్పుడు బోధించిన అధ్యాపకులైన రామనాథం మల్లికార్జున్, సుధాకర్, జవహర్ లాల్, సురేందర్, వెంకట్ నరసయ్యను సన్మానించి జ్ఞాపికలను అందించారు. విద్యార్థులలో ఒకరైన ఎన్ రాజేశ్వర రావు హైకోర్టు జడ్జిగాను, మరొకరు టి సాయి మనోహర్ కొత్తగూడెం ఓఎస్‌డిగా, ఏ చంద్రమౌళి పక్క రాష్ట్రంలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వారిని కూడా సన్మానించి తాము గర్విస్తున్నామని తెలిపారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ ఇంతకాలం తర్వాత ఒకరినొకరు కలుసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదో ఒక స్థాయిలో స్థిరపడిపోవడం సంతోషమని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులందరికీ జ్ఞాపికలు బహూకరించారు.

దేశానికి గ్రామాలే పట్టుగొమ్మలు

- **మంత్రి దనసరి సీతక్క**

నవతెలంగాణ - ములుగు

దేశానికి గ్రామాలే పట్టుగొమ్మలు అని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని పంచాయతీరాజ్, స్త్రీ-శిశుసంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా గూర్తుర్‌తండాలో రూ.20లక్షలతతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం, రూ.16.83 లక్షలతో నిర్మించిన కాసిందేవిపేట నూతన గ్రామ పంచాఅతీ కార్యాలయాన్నిను జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గ్రామాలు అభివద్ధి చెందితేనే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందినట్టు అన్నారు. ఇప్పటివరకు మారుమూల గ్రామాలు అభివద్ధికి నోచుకోని గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. పోడుభూములకు పట్టాలు, సాగునీరు, సీసీ రోడ్ల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. నిరుపేదలను గు





ర్తించి ఇల్లు రూ.5 లక్షలతో కట్టిస్తామని ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం అమలు చేశామని అన్నారు. మిగతా 4 గ్యారంటీలు త్వరలోనే అమలు చేయబోతున్నామని అన్నారు.

రెండు పంటలకు సాగునీటి కోసం కృషి

ములుగు మండలం రాయినిగూడెం గ్రామంలో ఆదివారం లోతట్టు గ్రామాల సన్మాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మంత్రి దనసరి అనసూయ సీతక్కను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ అన్ని గ్రామాల కలయికనే రాయినిగూడెం అని, రెండు పంటలకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలను అభివృద్ధి వైపు తీసుకువెళ్లాలని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి వెంట సీఈఓ ప్రసూన రాణీ, డీపీఓ వెంకయ్య ఐటీడీఏ ఈఈ హేమలత ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, సర్పంచులు, ఉపసర్పంచ్‌లు ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు

టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ధనసరి సీతక్క ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవి ష్కరించారు. అనంతరం జీఓ-317 ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, బదిలీలు, పదోన్న తులు ఇవ్వాలని యూటీఎఫ్ నాయకులు వినతి పత్రం అందించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ములుగు జిల్లా అధ్యక్షులు గొప్ప సమ్మారావు,ప్రధాన కార్యదర్శి రెడ్డి వాసుదేవ రెడ్డి, కోశాధికారి పోడియం సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి ముల్కాల వెంకటస్వామి ,ఈక లక్ష్మీనారాయణ, సుతారి పాపారావు ,రఘురాం, భూమిరెడ్డి ,మాలోతు



రమేష్, పాపారావు ,సమేశ్వరరావు, సర్దార్ సింగ్ ,సదయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం

- **తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలం రాజేందర్**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ ఆదివాసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. ఆదివారం కాటారం డివిజన్ కేంద్రం లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో, కాలేశ్వరంలో జరిగిన టాలెంట్ టెస్ట్‌కు ముఖ్య అతిథిగా హాజరై పేపర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ



ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తరగతి టాలెంట్ టెస్ట్‌కి కాటారం బాలుర గురుకులపాఠశాలలో 65మంది, కాటారం బాలికల గురుకుల పాఠశాలలో 50మంది కాళేశ్వరం ఆశ్రమ పాఠశాలలో 20మంది భూపాలపల్లి ఆశ్రమ పాఠశాలలో 25మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావడం శుభ పరిణామం అన్నారు. పదవ తరగతి విద్యార్థుల్లో సృజనత్మాకతను వెలికి తీయడం కోసం టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందన్నారు. పరీ క్షల పట్ల భయం వీడి వార్షిక పరీక్షకు సన్నద్ధం కావా లని కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం రెసిడె న్షియల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్,విద్యార్థి సంఘం నాయకులు గూడెల్లి శ్రీకాంత్, గోస్కుల అఖిల, గుండపు రాజేశ్వరి, గుంటి అంజలి, రామినేని విష్ణ, మడకంసురేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తునికాకు టెండర్లు పూర్తి చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గోవిందరావుపేట

తునికాకు టెండర్లను వెంటనే పూర్తి చేసి 50 ఆకుల కట్టకు రూ.4 చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పస్రా గ్రామంలో రత్నం రాజేందర్ అధ్యక్షతన జరిగిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో రవికుమార్ మాట్లాడారు. ములుగు జిల్లాలో వేసవిలో తునికాకు సేకరణ గిరిజనులకు రెండవ పంటగా ఉన్నదని, ఈ సంవత్సరం తునికాకు టెండర్ల ప్రక్రియ రాష్ట్ర అటవీశాఖ ప్రభుత్వం ఇంతవరకు పూర్తి చేయలేదన్నారు. 2016-2021 వరకు తునికాకు బోనస్ రూ.200 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం గతంలో విడుదల చేసిందని, అప్పటినుంచి తునికాకు బోనస్ చెల్లించలేదని అన్నారు. కొందరికి రెండు సంవత్సరాలు బోనస్ మాత్రమే బ్యాంకులో జమ అయిందన్నారు. మేడారం మహా జాతరలోపు తునికాకు బోనస్ జమ చేసి తునికాకు సేకరణ ప్రక్రియ చేపట్టాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి



తుమ్మల వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, ఎండి అంజాద్ భాష, జిల్లా కమిటీ సభ్యులు వంక రాములు, గొంది రాజేష్, పొదిల్ల చిట్టిబాబు, పేదం రమాదేవి, ఎండిగఫూర్ పాషా, దుగ్గి చిరంజీవి పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండా

- **భగత్ సింగ్ కాలనీకి పట్టాలు ఇవ్వాలి**
- **సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

నవతెలంగాణ-భూపాలపల్లి

పేదల పక్షాన నిలిచేది ఎర్ర జెండా అని, రాష్ట్రంలో పేద ప్రజలు వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి హెచ్చరించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎర్ర చెరువు సర్వే నెంబర్-280లో గత సంవత్సరం గుడిసెలు వేసుకొని జీవిస్తున్న భగత్‌సింగ్ నగర్ కాలనీని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌తో కలిసి భగత్‌సింగ్ కాలనీ గుడిసె సెంటర్‌ను ఆయన సందర్శించారు. సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటం ద్వారా ఎర్ర చెరువులో గుడిసెలు వేసుకొని ఉంటున్న భగత్‌సింగ్ కాలనీ ప్రథమ వార్షికోత్సవ బహిరంగ సభలో చాడ



వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు భగత్ సింగ్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీపీఐ కార్యాలయాన్ని ప్రారంభించారు. కాలనీలో అరుణ పతాకాన్ని ఎగురవేశారు. గత ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అనేక హామీలను విస్మరించిందని చాడ అన్నారు. దానికి ప్రతిఫలంగానే రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకే కాంగ్రెస్‌కు సీపీఐ మద్దతు పలికిందని అన్నారు. భగత్ సింగ్ కాలనీవాసులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పట్టాలు ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఎర్ర చెరువులో గుడిసెలకు ఇండ్లు, పట్టాలను ఇస్తానని గత ప్రభుత్వం చెప్పి మోసం చేసిందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో గెడిసెవాసులకు పట్టాలి ఇచ్చేంతవరకు సీపీఐ అండగా ఉంటుందని తెలిపారు. వారికి బాలవికాస ఆధ్వర్యంలో రెండు బోర్లు వేయించే కార్యక్రమం తమ పార్టీ తరపున చేస్తామని తెలిపారు. కొత్తగూడెం ఎమ్మెల్యే, అట్లాగే స్థానిక భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో కాలనీవాసులకు ఇండ్ల పట్టాలు ఇచ్చి పక్క ఇల్లు నిర్మించి ఇచ్చి మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం తరఫున సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్,రాష్ట్ర సమతి సభ్యులు బోయిని అశోక్,సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్,క్యాతారాజ్ సతీష్,జిల్లా కమిటీ సభ్యులు కొరిమి సుగుణ, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, అరబోయిన వెంకటేష్, పీక రవి,లావణ్య,రమేష్, గోలి లావణ్య, వనిత, తదితరులు పాల్గొన్నారు.



ఫిబ్రవరి 16న సమ్మె విజయవంతం చేయాలి


- **సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు**

నవతెలంగాణ-భూపాలపల్లి

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బందు సాయిలు, నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఎస్‌పిఆర్‌డి జిల్లా నాయకుడు గడప శేఖర్ మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కార్మికులు వ్యవసాయ కూలీలు, రైతుల సమస్యల పరిష్కారంతోపాటు సామాన్య ప్రజలపై మోపుతున్న పన్నులు, అధిక ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి, నాలుగు లేబర్‌కోడ్లు రద్దు చేయాలని కోరారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీని విస్మరించిందని, నేడు ఉద్యోగ కల్పన పడిపోయిందన్నారు. ధరలను నియంత్రిస్తామని చేసిన వాగ్దానం అమలు కాకపోగా ధరలు కనివిని ఎరగని రీతిలో పెరిగాయన్నారు. స్విస్ బ్యాంకు నుండి నల్లధానాన్ని వెనక్కి తెచ్చి పేదల బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మరిచిపోయారన్నారు.పీఎఫ్,ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. పెట్టుబడుదారుల లాభాల కోసము తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నారని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీకి బడ్జెట్ తగ్గిస్తు నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ప్రతి వ్యక్తికి 200 రోజుల పని రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలన్న డిమాండ్ చేశారు. కేంద్ర స్కీములకు కోత పెడుతున్నారని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్పి చెల్లిస్తామన్న హామీ నిలబెట్టుకోవడం లేదన్నారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర చట్టబద్ధం చేయాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకురావాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందుకు తాము సంతకాల సేకరణ చేపడుతున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆకుదారి రమేష్, సిహెచ్ రవికుమార్, శ్రీధర్, వెంకటేశు,మధుకరు,మహేషు, సారయ్య, శ్రీధర్, సురేషు, నిర్మా, మణెమ్మ శాంత, గీత, స్వరూప, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

దొంగిలించిన బైక్ స్వాధీనం..

నవతెలంగాణ-మహాదేపూర్



మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన చీర్ల దేవేందర్ బైక్‌ను గతేడాది జనవరి 16న ఇంటిముందు పార్కు చేయగా దుండగులు దొంగిలించారు. ఈనెల 5వ ఫైన్ పడినట్లు గుర్తించి చీర్ల దేవేందర్ మహాదేవ పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా అదే బొమ్మాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మణ్ దొంగిలించి, చెన్నూరు గ్రామానికి చెందిన సురేందర్ వద్ద కుదువ పెట్టినట్టు తెలిసింది. కాగా సురేందర్ హైదరాబాద్‌లో బైక్‌ను వాడుకుంటుండగా గుర్తించి బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. లక్ష్మణ్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ప్రసాద్ తెలపారు.

ఇసుక లారీలను అధికారి తనిఖీ



నవతెలంగాణ-మహదేవపూర్

మండలం కాళేశ్వరం పరిధిలో ఇసుక లారీలను తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ భూపాలపల్లి జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ తారక్ నాథ్ రెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కాళేశ్వరం నుంచి పుస్కుపల్లి వరకు రోడ్డుపై వెళ్తున్న లారీలను ఆపి తనిఖీలు చేశారు. ప్రతి లారీని ఆపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ డ్రైవర్లు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు నిబంధనలకు మించి అధిక లోడ్ తో వెలితే చట్ట పరమైన చర్యలతో పాటు, భారీ జరిమాన విధిస్తామని ఆయన హెచ్చరించారు.

నేడు జీపీ భవనం ప్రారంభోత్సవం

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నేడు మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభోత్సవం చేస్తున్నారు. అభిమానులు, యువకులు, గ్రామ ప్రజలు మండల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ కుమ్మరిచిన్న మల్లయ్య ఆదివారం ప్రకటనలో కోరారు.

పెద్దపల్లి ఎంపీ టికెట్ మాదిగలకే కేటాయించాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేశారపు నరేశ్ మాదిగ

నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో అధిక సంఖ్యలో ఉన్న మాదిగలకే ఎంపీ టికెట్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నరేశ్ మాదిగ అన్ని ప్రధాన పార్టీలకు ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పెద్దపల్లి పార్లమెంట్ స్థానం ఏర్పాటు చేసిన నాటి నుంచి కేవలం మాదిగలకు ఒకే సారి మాత్రమే ప్రాతినిధ్యం వహించారన్నారు. జనాభా పరంగా అధికంగా ఉన్న మాదిగలకే రాబోయే ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.



వైస్ ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం బీసీ కాలనీలో చంద సమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం మృతుని కుటుంబాన్ని వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ పరామర్శించారు. భూపాలపెల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు పరామర్శించినట్టు చెప్పారు. వారి వెంట వడ్డెపెల్లి సురేష్ మారబోయిన ఐలన్న ఊరడి మురళి తదిదరులు ఉన్నారు.



జడ్పిటిసి పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలను జడ్పిటిసి గొర్రె సాగర్ ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలంలోని చల్లగరిగ గ్రామంలో ఇటీవల చనిపోయిన పోషాల ఒదయ్య కుటుంబాన్ని, మండల కేంద్రంలోని రాం నగర్ కాలనీకి చెందిన మతురాలు సరిగొమ్ముల సమ్మక్క దశ దిన కర్మలో పాల్గొని వారి చిత్ర పటానికి నివాళి అర్పించారు. వారి వెంట చల్లగరిగ గ్రామ సర్పంచ్ కర్రె అశోక్ రెడ్డి ఎంచర్ల తిరుపతి కన్నవెన అశోక్ చిట్యాల సర్పంచ్ పూర్ణ చందర్ రావు, మాజీ ఎంపీటీసీ గుర్రం తిరుపతి, నాయకులు మర్రి నరేష్ కట్కూరి రాజేందర్ దసరపు సజన్ సరిగొమ్ముల లక్ష్మి తదితరులు ఉన్నారు.



ఘనంగా గుంతెమ్మ గుట్ట జాతర

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రాపల్లి, కాటారం మండలంలోని ప్రతాప్ గిరి గ్రామ సమీపంలో దట్టమైన అటవీ ప్రాంతంలో గుంతెమ్మ గుట్టజాతరశనివారం నుండి ఆదివారం వరకు ఘనంగా జరిగింది. గిరిజనులతో పాటు అధిక సంఖ్యలో సందర్శకులు పాల్గొన్నారు. శ్రీకష్టుడు లక్ష్మీదేవికి అఖిల భారత యాదవ సంఘం ప్రతాపగిరి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు తలంబ్రాలు బంగారు బాసింగాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవులు గౌరవ అధ్యక్షులు జక్కుల రాజయ్య యాదవ్, అధ్యక్షులు జక్కుల ఐలయ్య యాదవ్, ఉపాధ్యక్షులు బియ్యని రాజయ్య యాదవ్, కాటారం గడ్డం చంద్రయా యాదవ్ అబ్బిన వేనిఐలయ్య యాదవ్, గడ్డం కొమురయ్య యాదవ్ ఆత్మకూరి కుమారస్వామి యాదవ్ ,జక్కుల శంకర్ కట్ల కొమురయ్య కట్ల ప్రతప్ కటవెన చంద్రయ్య, తోట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



గట్టమ్మ తల్లిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి రాజేశ్వరరావు

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ న్యాయమూర్తి నామవరపు రాజేశ్వర్ రావు ములుగు పర్యటనలో భాగంగా ఆదివారం గట్టమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి శబరిష్ స్వయంగా భద్రత కల్పించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పివిపి లలిత శివ జ్యోతి, న్యాయమూర్తులు మాధవి, రామ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్పి డా శబరిష్ లు మొక్కను అందచేసి స్వాగతం పలికారు. అనంతరం హై కోర్ట్ న్యాయమూర్తి గట్టమ్మ తల్లికి పూజలు చేశారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

హాజరైన మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు స్టేడియంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో ఫైనల్ మ్యాచ్‌లో విన్నర్ టీం దేవగిరిపట్నం, రన్నర్ ఆఫ్ టీం ములుగు 11 జట్టులకు బహుమతులను మంత్రి ధనసరి సీతక్క ఆదివారం ఇంచర్ల ఫంక్షన్ హాల్‌లో అందించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని అన్నారు. క్రిడా స్పూర్తితో క్రీడాకారులు విజయం సాదించాలని అన్నారు. మొదటి బహుమతి దాత జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ రూ.20,000 నగదుతో పాటు మోమెంటో అందించారు. రెండవ బహుమతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్ రూ.10,000 తోపాటు మెమెంటో అందించారు. మ్యాన్ అఫ్ ది సిరీస్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు రవి చందర్ రూ.5,000 నగదు బహుమతి అందించారు. మ్యాన్ అఫ్ ది మ్యాచ్ ములుగు పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షులు ఎల్లవుల అశోక్ రూ.2000 అందించారు. టోర్నమెంట్ కు సహ కరించిన ములుగు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్‌ను అభినందించారు. దేవిపట్నం జట్టు, ఆదర్శ యూత్ సభ్యులు ఉల్లేరావు సాయి, గుగ్గిల్ల సుజన్, శ్రవణ్, అఖీల్, శ్రీకాంత్ రఘు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయసమస్యల పరిష్కారానికి కృషి

మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు



ఉద్యోగ ఉపాధ్యాయ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సీతక్క తెలిపారు. ఆదివారం డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి కి తెలంగాణ ఉద్యోగం సంఘ పక్షాన పండ్ల మొక్కను బహుకరించారు. ములుగు ఆర్డీవో సత్య పాల్‌రెడ్డి, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ సెక్ర టరీ జనరల్ యుఎఫ్ఎ యాకూబ్ పాషా, జాడి కల్యాణి, యుఎఫ్ఏ స్టేట్ ఉమెన్ చైర్ పర్సన్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోరం క్రాంతి కుమార్, మలుగు జిల్లా ఉద్యోగ ఉపా ధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు మడుగూరి నాగేశ్వర రావు, టీఈఏ మలుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుల్ల గట్టు సంజీవ, పోరిక సునిల్, మహిళా అధ్యక్షురాలు కే శకుంతల, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎండి కిరణ్, ములుగు జేఏసీ కో కన్వీనర్ ఏళ్ల మధుసూదన్, హాట్కార్ సమ్మయ్య, మక్బూల్ పాష, తెలంగాణ సంఘ బాధ్యులు బాణాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దుద్దిళ్లకు కృతజ్ఞతలు : లేతకారి రాజబాబు

నవతెలంగాణ-మహాదేవపూర్



కాలేశ్వరం రోడ్డు మరమ్మత్తులపై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించిన ఐటీ పరిశ్రమలు శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీదర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు కృతజ్ఞతలు తెలిపారు. మహాదేవపూర్ కాళేశ్వర ముక్తేశ్వర స్వామీ దేవస్థానంకు రాష్ట్ర నలుమూలల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా సందర్శకులు రావడం జరుగుతుందని, మహాదేవపూర్ నుండి కాళేశ్వరం రోడ్డు సరిగా లేక ఇక్కట్లు పడేవారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నిసార్లు అధికార్ల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం అన్నారు. వారి నిర్లక్ష్యం కారణంగా కార్లు టూ వీలర్స్ పై ప్రయాణించే చాలా మంది ప్రయాణికులు గుంతలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. మహాదేవపూర్ కాలేశ్వరం రోడ్డు మరమ్మత్తుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరమ్మత్తులు చేపించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్‌గా సంజీవ్

నవతెలంగాణ-రేగొండ

అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ గా రేగొండ మండల కేంద్రానికి చెందిన మైస సంజీవువ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రేగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం రేగొండ మండల అధ్యక్షులు రొంటాల. సదానందం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పుల్ల ప్రేమ్ సాగర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడారు. ఈ సమావేశానంతరం అంబేద్కర్ యువజన సంఘం రేగొండ మండల అడహక్ కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్ గా మైస సంజీవ్ ను మండల కో కన్వీనర్లుగా మండల తిరుపతి, కోలెపాక మనోజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఒంటేరు సదానందం, కార్యదర్శిగా మోరే సంపత్, గౌరవాధ్యక్షులుగా మల్యాల సదయ్య ముఖ్య సలహాదారులుగా చిలువేరు సంపత్, మైస బాబును ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితుల వ్యవస్థను రద్దు చేయాలి

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పబ్బు వెంకటేశ్వర్లు, జట్టి సుభాష్

నవతెలంగాణ - ములుగు



భాషా, వ్యాయామ(పీఈటీ)ఉపాధ్యాయుల పదోన్నతుల(అప్గ్రేడ్) కోసం ప్రభుత్వం ప్రత్యేక(ఆర్డినేన్స్) చట్టం చేసి భాషా పండితుల,వ్యాయామ ఉపాధ్యాయుల వ్యవస్థను రద్దు చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం (అర్యుపిపి టిఎస్)సంఘం ములుగు జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పబ్బు వెంకటేశ్వర్లు, జట్టి సుభాష్ లు మంత్రి సీతక్క ను ఆదివారం కలిసి వినతి పత్రం ఇచ్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లు మాత్రమే బోధన చేయాలని, కానీ భాషా పండితుల విషయంలో హెూదా మాత్రం ద్వితీయ శ్రేణి ఉపాధ్యాయులుగా స్కూల్ అసిస్టెం ట్లతో సమానమైన పని చేస్తూ, దశాబ్దాలుగా వి వక్షను అనుభవిస్తున్నామన్నారు. అన్ని స్కూల్ అసిస్టెంట్లకు లేనటువంటి నిభందనలు భాషా పండుతులకు ఉండడం వల్ల శ్రమ దోపిడీకి గురవుతున్నామని చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో మాత్రమే భాషా పండితుల సమస్యను తెరమీదికి తీసుక వస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వం హడావుడిగా తీసిన జీవోల వల్ల సోదర ఉపధ్యాయులు (ఎస్జీటి)లు కోర్టుకు వెళ్లడం ద్వారా భాషా పండితులకు నష్టం జరుగుతుంద న్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదు పైగా ఉన్నత పాఠశాల లో వివక్ష కు గురైతూ పదోన్నతులు లేక పదవి విరమణ చెందు తున్నారు.ఈ ప్రభుత్వం ఐనా భాషా పండితుల వ్యవస్థను రద్దు చేసి స్కూల్ అసిస్టెంట్లుగా గుర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శి, వేంకటేశ్వర్లు, సుభాష్ తో పాడ్య రవి, రవికాంత్, శ్రీలక్ష్మి సునీత లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.



బడుగులపై దాడులను అరికట్టాలి

అంబేద్కర్ యువజన సంఘం

నవతెలంగాణ-గణపురం

బడుగు బలహీనులపై జరుగుతున్న సంఘటనలను అరికట్టాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్ల ప్రేమ్ సాగర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పేర్కొన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన మండల కన్వీనర్ శనిగరపు రాజేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. అనంతరం నూతన మండల అంబేద్కర్ యువజన సంఘం కమిటీ అధ్యక్షులుగా శనిగరపు రాజేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పై జరుగుతున్న సంఘటనలను అరికట్టడానికి అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి కమిటీలు వేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శి జన్నె యుగంధర్ , అంబేద్కర్ వాదులు మేధావులు ముప్పిడి శంకర్ ఆరు ముళ్ళ ఎల్ల స్వామి గ్రామ శాఖ అధ్యక్షులు తిక్క సంపత్, దూడపాక శ్రీని వాసు, చిలువేరు ఉదయాకర్, కుక్క ముడి బాబు, దౌడు రమేష్, రత్న శేఖర్ నగరంపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య రాజు నాయక్ పాల్గొన్నారు.

నేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్పూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో సోమవారం మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదగా డాక్టర్ బి.అర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరుపబడును. అంబేద్కర్ అభిమానులు, యువకులు, గ్రామ ప్రజలు మండల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య; సర్పంచ్ సునీత సురేందర్; ఉప సర్పంచ్ సుజాత రాకేష్ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బాధితుడికి ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కాళేశ్వరం గ్రామానికి చెందిన బాధితుడు కోల మహేష్ తన ఫోనును కాళేశ్వరం బస్టాండ్ ఏరియాలో 24.01.2024న పోగొట్టుకున్నాడు. వెంటనే బాధితుడు కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా కాళేశ్వరం ఎస్ఐ ఫిర్యాదు తీసుకొని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఈఐ నెంబర్ బ్లాక్ చేసి ఎస్సై నాలుగు రోజులలో మొబైల్‌ఫోన్ ఉన్నట్లు గుర్తించారు. ఫోను రికవరీ చేసి ఆదివారం బాధితుడికి ఫోను అప్పగించడం జరిగింది. కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో పని చేసే కాళేశ్వరం పోలీస్ వారు బాధితులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మణరావును, పోలీసులను పలువురు అభినందించారు.



రమాబాయి అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలి

అల్ యూత్....చలో కొయ్యూర్

కాటారంలో ఆహ్వాన కరపత్రం ఆవిష్కరణ

ఏఈడబ్ల్యుఎస్ రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు



బారత రాజ్యాంగ నిర్మాత, బారత రత్న డా.బాబా సాహెబ్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని అల్ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 (ఏఈడబ్ల్యుఎస్) జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 11న ఆదివారం మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ హాల్లో కాళేశ్వరం జోనల్ (ఏవైయు) అల్ యూత్ యూనిట్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ అధ్యక్షతన, ఎల్ ఎంప్లాయిస్ సొసైటీ అధ్యక్షుడు గంట రాజబాబు, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ కోఆర్డినేషన్ లో మాత రమాబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అల్ ఎంప్లాయిస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకర్ తెలిపారు.ఆదివారం కాటారంలో జయంతి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆల్ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో ఈ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.మెరుగైన సమాజ నిర్మాణం కృషి చేయాలనుకునేవారు,మహనీయుల అభిమానులు మంథని,కాటారం డివిజన్ల నుంచి ఉద్యోగులు, కార్మికులు,కర్షకులు,అంబేద్కర్ వాదులు,విద్యార్థులు, మేధావులు,కులమత,లింగ విబేధాలు లేకుండా సబండా వర్గాల ప్రజలు వందలాదిగా స్వచ్ఛందగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఉత్సవాలకు హాజరైన ప్రతి ఒక్కరికి సొసైటీలో ఉన్న వనరుల మేరకు మాత రమాబాయి జీవిత చరిత్ర గ్రంధాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఆహ్వాన పత్రాలు ఇంటింటా అందజేయునట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దుప్పటి ప్రవీణ్, బొడ్డు రాజబాబు,కందుగుల రాజన్న, రాజయ్య, మౌలాన ఖాన్, మండల అధ్యక్షుడు రాగం కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల వీలీన ప్రక్రియ పూర్తి చేసి అపాయింట్మెంట్ డేట్ ప్రకటించాలి

నవతెలంగాణ - ములుగు



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ధనసరి సీతక్క కు తెలంగాణ ఆర్టీసీ కార్మికుల వీలీన ప్రక్రియ పూర్తి చేసి అపాయింట్మెంట్ డేట్ ప్రకటించాలని కోరుతూ మెమొరండం అందించారు. ములుగు క్యాంప్ ఆఫీసులో మంత్రి సీతక్కని ఆదివారం కండక్టర్ ఐక్యవేదిక సభ్యులు కలిశారు. అంతరం వారు మాట్లాడుతూ ఆర్టీసీలో గత పది సంవత్సరాలుగా వేతన సవరణ జరగలేదని, తక్షణమే వేతన సవరణ చేసి విలీన ప్రక్రియ పూర్తి చేయాలని, తెలంగాణ మహిళలకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం నిమిత్తం ప్రత్యేకంగా మహాలక్ష్మి కార్డులు ఇవ్వాలని, మహిళల రద్దీకి అనుగుణంగా నూతన బస్సుల సంఖ్య పెంచి డ్రైవర్ కండక్టర్ ఉద్యోగాలు భర్తీ చేయాలని, ఆర్టీసీ ఉద్యోగాలు గాలిలో దీపాలు అయ్యాయని, వారికి సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని, మా ఈ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దష్టికి తీసుకువెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రవికుమార్, ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య నాయకులు రంజిత్, మధు, మోహన్, కవిత, ప్రభావతి, లలిత, మాధవి పాల్గొన్నారు.